Email:prajamantalu@gmail.com
www.prajamantalu.com

ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి : 4
సంచిక : 70
మంగళవారం
ఆగస్టు,22,2023
పేజీలు - 8 వెల- రూ 5 : 00
ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri

క్రిశాంక్ సహా పలువురికి మరో రూపంలో అవకాశమిస్తాం : మంత్రి కేటీఆర్

హైదరాబాద్, :బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులందరికీ ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శుభాకాంక్షలు తెలుపుతూ ట్వీట్ చేశారు. తనను మళ్లీ సిరిసిల్ల నియోజకవర్గం నుంచి అసెంబ్లీ ఎన్నికలకు నామినేట్ చేసినందుకు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు కేటీఆర్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. ఇక ప్రజా జీవితంలో నిరాశ, నిస్పృహాలు ఎదురవుతాయి. సామర్థ్యం కలిగిన కొంత మంది నాయకులకు దురదృష్టవశాత్తూ టికెట్లు లభించలేదు. ఉదాహరణకు క్రిశాంక్‌తో పాటు అలాంటి కొంత మంది నాయకులకు అవకాశం రాలేదు. వీరందరికి ప్రజలకు సేవ చేసేందుకు మరొక రూపంలో అవకాశం ఇస్తామని కేటీఆర్ ప్రకటించారు.

ఇండియాకు వార్నింగ్ ఇచ్చిన డోనాల్డ్ ట్రంప్

వాషింగ్టన్: అమెరికా మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మరోసారి ఇండియాకు వార్నింగ్ ఇచ్చారు. రాబోయే అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేయనున్న ఆయన.. భారతీయ పన్ను వ్యవస్థను తప్పుపట్టారు. అమెరికా ఉత్పత్తులపై భారత్ అధిక స్థాయిలో దిగుమతి సుంకాన్ని వసూల్ చేస్తున్నట్లు ఆయన ఆరోపించారు.
తాజాగా ఫాక్స్ బిజినెస్ న్యూస్‌కు ఆయన ఇంటర్వ్యూ ఇచ్చారు. లారీ కుడ్లో అడిగిన ప్రశ్నలకు ఆయన బదులిస్తూ.. ఒకవేళ మళ్లీ తాను దేశాధ్యక్షుడిగా ఎన్నికైతే, అప్పుడు భారతీయ ఉత్పత్తులపైన దిగుమతి సుంకాన్ని పెంచనున్నట్లు ఆయన స్పష్టం చేశారు.

దత్తన్న బిడ్డకు టిక్కెట్ దక్కేనా..?

హైదరాబాద్, : బండారు దత్తాత్రేయ అంటే తెలియనివారుండరు.. బీజేపీలో ఆయనది సుదీర్ఘ ప్రయాణం.. కింది స్థాయి నుంచి అంచలంచెలుగా ఎదిగిన ఆయన కేంద్ర మంత్రిగా కూడా సేవలు అందించారు. కమలం పార్టీ ఆయన సేవలను గుర్తించి గవర్నర్‌ను కూడా చేసింది. ఇక, ఆయన ఒక్కగానొక్క కుమారుడు అనారోగ్య కారణాలతో మర ణించగా.. కూతురు అన్నీ తానై చూసుకు ంటున్నారు. సౌమ్యుడిగా పేరుతెచ్చుకున్న దత్తన్న కూతురు బండారు విజయలక్ష్మి గ్రాండ్ పొలిటికల్ ఎంట్రీకి రంగం సిద్ధం చేసుకుంటున్నారు..

బిఆర్ఎస్ జాబితా విడుదల

115 మంది అభ్యర్థుల పేర్లతో తొలి జాబితా
గజ్వేల్‌తో పాటు కామారెడ్డి నుంచి కెసిఆర్ పోటీ
ఏడుచోట్ల అభ్యర్థుల మారుస్తున్నట్లు ప్రకటన

హైదరాబాద్, : రాజకీయ వర్గాలు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థుల తొలి జాబితా విడుదలైంది. మొత్తం 115 మంది అభ్యర్థుల పేర్లతో తొలి జాబితా ప్రకటించారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి బిఆర్ఎస్ జాబితాను పార్టీ అధ్యక్షుడు, సిఎం కెసిఆర్ విడుదల చేశారు. స్వల్ప మార్పులతో జాబితాను సిఎం కెసిఆర్ తెలంగాణ భవన్ లో ప్రకటించారు. తాను రెండు స్థానాల్లో పోటీచేస్తున్న ట్లుగా ప్రకటించారు. గజ్వేల్‌తో పాటు కామారెడ్డి నుంచి పోటీ చేయబోతున్నట్లు ప్రకటించారు. ఏడు చోట్ల తప్ప మిగతా నియోజకవర్గాల్లో సిట్టింగ్ అభ్యర్థులకే ఛాన్స్ ఇచ్చినట్లు కేసీఆర్ ప్రకటించారు. మజ్లిస్ తమ ఫ్రెండ్లీ పార్టీ అంటూనే, కమ్యూనిస్టులతో బంధాన్ని తెంచుకు న్నారు. వారిని కేవలం మునుగోడు ఉప ఎన్నిక వరకే అన్న సంకేతాలు ఇచ్చారు. జాబితా ప్రకటించాక ఇక పొత్తు ఎక్కడిదని ప్రశ్నించారు. మంచి ముహూర్తం ఉ ం డటంతో జాబితా ప్రకటించినట్లు తెలిపారు. కంటోన్మెంట్ సీటు సాయన్న కూతురు లాస్య నందితకు కేటాయించి నట్లు వెల్లడించారు. కొన్ని కారణాలవల్ల ఏడుగురు సిట్టింగు అభ్యర్థులకు టికెట్ నిరాకరించినట్లు సీఎం చెప్పారు. హుజూరాబాద్ స్థానంలో కౌశిక్‌రెడ్డి, వేములవాడలో చల్మెడ లక్ష్మీనరసింహారావులు పోటీ చేయనున్నట్లు కేసీఆర్ తెలిపారు.

2న మహబూబ్ నగర్‌లో మెగా జాబ్ మేళా..

మంత్రి శ్రీనివాస్ గౌడ్

మహబూబ్ నగర్, : రాష్ట్ర యువజన సర్వీసుల శాఖ ద్వారా గత సంవత్స రం రాష్ట్రంలోని 17 జిల్లాలలో జాబ్ మేళాలు నిర్వహించి 32 వేల మందికి ఉద్యోగాలు కల్పించినట్లు రాష్ట్ర ఎక్సైజ్, క్రీడలు, సాంస్కృతిక, పర్యటక శాఖ మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. సోమవారం ఆయన మహబూబ్ నగర్ లోని సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలో సెప్టెంబర్ 2 న మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లోని శిల్పారామం లో నిర్వహించనున్న మెగా జాబ్ మేళా కు సంబంధించిన గొడవ పత్రికను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ ఈ 32 వేల మందికి అప్పటికప్పుడే ఉత్తర్వులు సైతం ఇచ్చినట్లు తెలిపారు. మహబూబ్ నగర్ జిల్లాలో గత సంవత్సరం 2800 మందికి ఉద్యోగాలు కల్పించామని, జీడిమెట్ల, ఎల్బీనగర్, హైదరా బాద్ లోని పారిశ్రామిక కంపెనీలతో మాట్లాడి ఉద్యోగాలు ఇప్పించామని తెలిపారు. గత నెల మహబూబ్నగర్ ఐటి కారిడార్ లో 750 మందికి ఐటీ కంపెనీల లోనే ఉద్యోగాలు ఇచ్చే విధంగా జాబ్ మేళాను నిర్వహించామని అన్నారు. సెప్టెంబర్ 2న మహబూబ్నగర్ జిల్లా మహబూబ్నగర్ నియోజకవర్గంలోని నిరుద్యోగ అభ్యర్థులకు ఉద్దేశించి పదివేల మందికి ఉ ద్యోగాలు కల్పించేందుకుగాను 105 కంపెనీలకు సంబంధించిన ఖాళీలలో ఉద్యోగాలు కల్పించనున్నామని అదే రోజే ఇంటర్వ్యూలు చేయటం, అదే రోజే ఉత్తర్వులు సైతం అందజేస్తామని తెలిపారు. 15000 నుండి లక్ష రూపాయల వరకు జీతం వచ్చే విధంగా ఏర్పాటు చేస్తామని, పదవ తరగతి మొదలుకొని డిగ్రీ వరకు అర్హతకు తగ్గట్టుగా ఉద్యోగాలు ఇవ్వనున్నట్లు తెలిపారు . ఈ మేరకు ఏర్పాటు చేస్తున్నామని ఆయన వెల్లడించారు. జిల్లాలోని మహబూబ్నగర్ నియోజకవర్గంలోని అభ్యర్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఆ తర్వాత మహబూబ్నగర్ జిల్లాకు సంబంధించిన అభ్యర్థులకు ప్రత్యేక జాబ్ మేళా ఏర్పాటు చేస్తామని , ఆ తదుపరి మహబూబ్నగర్, నారాయణపేట నియోజకవర్గం అభ్యర్థులకు, అనంతరం ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని నియోజకవర్గాలలోని నిరుద్యోగ అభ్యర్థులు అందరికి జాబ్ మేళాలు నిర్వహిస్తామని వెల్లడించారు . జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు నిరుత్సాహ పడకుండా వారికోసం స్కిల్, ఆన్ స్కిల్ ట్రైనింగ్ కూడా ఇస్తామని, త్వరలోనే ఐటి టవర్లో శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసి శాశ్వత ప్రాతిపదికన శిక్షణ ఇస్తామని,ప్రత్యేకించి మహిళలకు శిక్షణ ఇవ్వనున్నట్లు మంత్రి వెల్లడించారు.

సిట్టింగ్‌లందరికీ సీట్లు

హైదరాబాద్, : ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఆసిఫాబాద్,బోథ్, ఖానాపూర్‌లో అభ్యర్థులను కెసిఆర్ మార్చారు. సిర్పూర్ – కోనేరు కొనప్ప, చెన్నూరు –బాల్క సుమన్, బెల్లంపల్లి – దుర్గం చిన్నయ్య, మంచిర్యాల– దివాకర్ రావు, ఆది లాబాద్ –జోగు రామన్న, బోరిఖిథ్ – అనిల్ జాదవ్ నిర్మల్–ఆలోల్ల ఇంద్రకరణ్ రెడ్డి,ము థోల్ –గడ్డెన్నగారి విఠల్ రెడ్డి, ఆసిఫాబాద్– కోవా లక్ష్మి, ఖానాపూర్– జాన్సన్ నాయక్‌ల పేర్లు ప్రకటించారు. ఉ మ్మడి కరీంనగర్ జిల్లా అభ్యర్థుల జాబితా ఇలా ఉంది. వేములవాడలో చెన్నమనేని రమేశ్‌ను మార్చారు.

ధర్మపురి భారాస టిక్కెట్ కొప్పులకే

డబుల్ హ్యాట్రిక్ విజేత తిరిగి బరిలోకి - జననేతకే ప్రజల పట్టం ఖాయం

(రామ కిష్టయ్య సంగన భట్ల)

ధర్మపురి ఆగస్ట్ 21 (ప్రజా మంటలు): ధర్మపురి శాసన సభ్యులు, రాష్ట్ర సంక్షేమ శాఖల మంత్రి కొప్పుల ఈశ్వర్ 5వసారి ధర్మపురి శాసన సభ స్థానం నుండి పోటీ చేయనున్నారు. సోమవారం భారాస అధినేత కేసిఆర్ 115మంది పార్టీ అభ్యర్థుల ఎంపికకు సంబంధించి వివరాలతో పేర్లను ప్రకటించగా, ఆ జాబితాలో ముందే ఊహించి నట్లు కొప్పుల ఈశ్వర్ పేరు ఉండడంతో ఆయన ధర్మపురి నుండి అదే పార్టీ అభ్యర్థిగా 5వసారి బరిలోకి దిగ నున్నారు. ఆయన పేరు ప్రకటితం కావడంతో ధర్మపురి లక్ష్మీనరసింహ స్వామి సన్నిధిలో నేతలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొప్పుల కు అభినందనలు తెలిపారు. కొప్పుల ఈశ్వర్, పెద్దపల్లి జిల్లా, జూలపల్లి మండలం, కుమ్మరికుంటలో కొప్పుల లింగయ్య – మల్లమ్మ దంపతులకు ఏప్రిల్ 20, 1959న జన్మించారు. డిగ్రీ (బీఏ) పూర్తి చేసుకుని, 1976లో సింగరేణిలో కోల్ కట్టర్ గా ఉద్యోగంలో చేరి, అప్పటి నుంచి కార్మికుల పక్షాన పోరాటం చేస్తూనే రాజకీయాల వైపు దృష్టి సారించారు. 1994లో మేడారం నుంచి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. 2004 ఎన్నికల్లో మేడారం నుంచి టీ ఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసి సమీప టీటీపీ అభ్యర్థి మాల మల్లేశంపై 56,563 ఓట్ల భారీ మెజారిటీతో ఘన విజయం సాధించారు. 2008 తెలంగాణ ఉద్యమం నేపథ్యంలో పార్టీ ఆదేశాల మేరకు పార్టీ శాసన సభ్యత్వానికి రాజీనామా సమర్పించి, ఉపఎన్నికల్లో పోటీచేసి కాంగ్రెస్ పార్టీ ప్రత్యర్థి కుమార స్వామిపై 28,137 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. 2003 సాధారణ ఎన్నికల్లో నియోజకవర్గాల పునర్విభజన నేపథ్యంలో ధర్మపురి నియోజకవర్గం నూతనంగా ఏర్పాటు జరిగాక, ఎస్సీ రిజర్వ్ కావడంతో ఈశ్వర్ ఇక్కడి నుంచి పోటీ చేసి కాంగ్రెస్ అభ్యర్థి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పై 1484 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. 2009 డిసెంబర్ 3న కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటును ప్రకటించి సీమాంధ్ర నాయకుల ఒత్తిడితో యూటర్న్ తీసుకోవడంతో టీఆర్ ఎస్ ఎమ్మెల్యేలు రాజీనామా చేయగా, మధ్యంతర ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి లక్ష్మణ్ కుమార్ పై 58, 891 ఓట్ల భారీ మెజారి టీతో గెలుపొందారు. తెలంగాణ కోసం పోరాటం చేస్తూనే, అటు నియోజకవర్గ అభివృద్ధికి తీవ్రస్థాయిలో కృషి చేశారు. తెలం గాణ ఉద్యమ సమయంలో మిలియన్ మార్చ్ సందర్భంగా ట్యాంకుండ్ వద్ద కర్రసాము చేసి అందరి దృష్టినీ ఆకర్శించారు. 2014లో జరిగిన సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి లక్ష్మణ్ కుమార్ పై 18,679 ఓట్ల మెజారిటీతో తిరిగి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆపై చీఫ్ విప్ గా నాలుగే ళ్లుగా ధర్మపురి నియోజకవర్గాన్ని ప్రగతి పథాన నడిపించారు. గత ఎన్నికల్లో పాత ప్రత్యర్థి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పై 441 స్వల్ప మెజారిటీతో గెలుపొందారు. రాష్ట్ర సంక్షేమ శాఖల మంత్రిగా కొనసాగుతున్నారు. తల్లిదండ్రులు లింగయ్య – మల్లమ్మ పేరిట కొప్పుల చారిటబుల్ ట్రస్ట్ స్థాపించి సతీమణి స్నేహలత అధ్యక్షురాలిగా పలు ప్రజాహిత సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు.

ప్రజానాడి



మళ్ళీ సంజయ్ కే జగిత్యాల సీటు - 3 వ సారి జీవన రెడ్డితో పోటీ



జగిత్యాల ఆగస్ట్ 21 (ప్రజా మంటలు) : జగిత్యాల శాసన సభ నియో జకవర్గంలో రాబోయే ఎన్నికల్లో భారాస అభ్యర్థిగా మళ్ళీ ఎమ్మెల్యే ఏమసంజయ కుమార్ పోటీ చేయనున్నాడు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి టి.జీవన రెడ్డిపై 65 వేల పైగా మెజారిటీతో గెలిచిన సంజయ్, మళ్ళీ ఈ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ అభ్యర్థి జీవన రెడ్డి తోనే పోటీ పడుతునున్నారు. ఈ యన హయాంలోనే మెడికల్ కాలేజీ రావడం, నూకపల్లిలో 4000 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు నిర్మాణం ప్రారంభం కావడంతో ప్రజలలో కొంత దశశనుకూలత వచ్చింది. వివిధ సామాజిక మాధ్యమలలో, సర్వేలలో సంజయ్ కు టిక్కట్టు రాదని ప్రచారం జరిగినా, జగిత్యాలలో భారాస లో మరో బలమైన నాయకుడు లేకపోవడం, వెలమ వర్గం సీటును మరొకరికి ఇస్తే, జీవన రెడ్డిపై గెలవడం ఈ పరిస్థితులలో కష్టం అన్న ప్రచారం కూడా లాభించింది.
కాంటి డాక్టర్ గా మంచి పేరున్న సంజయ్ ఎన్నిక పార్టీకి మేలే చేస్తుంది. 2014 లో ఒడినా, 2018 లో గెలిచి, తన పట్టు నిరూపించుకొన్నాడు. గత ఎన్నికల్లో బిజేపి అభ్యర్థి ప్రభావం అంతగా లేకపోయినా, ఈ సారి అప్పటికంటే ఎంతో కొంత మెరుగుగా ఉండవచ్చని, దాన్ని ఎదుర్కోవడానికి అనుగుణంగా, ఈ మూడు నెలలు పార్టీ క్యాడర్ ను, ఇతర నాయకులను, ప్రజా సంఘాల వారిని కాపాడుకొంటూ, ముదుకు వెళ్ళడానికి సంజయ్ తన పూర్తి కాలం వెచ్చించనున్నారు. తల పండిన రాజకీయ ఉద్దండుడు జీవన రెడ్డితో 3 వ సారి పోటీ పడుతున్న సంజయ్ కుమార్, ఈసారిగెలిస్తే జగిత్యాల పట్టణ, నియోజక వర్గ సమస్యలను మరింతగా తీరుస్తాడాని ప్రజలు భావిస్తున్నారు. ఆయనలోని అమాయకత్వమే ఆయనను ప్రజలకు దగ్గర చేస్తుందని పరిశీలకులు భావిస్తున్నారు.

మెటుపల్లీ అభ్యర్థి సంజయ్ ఎమ్మెల్సీ కవితను మర్యాదపూర్వకంగా కలిశారు.

నాగుల పంచమి పురస్కరించుకుని సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలోని మల్లన్న దేవాలయంలో నాగదేవత కు పాలు నైవేద్యం సమర్పించి ప్రజలంతా సుఖ సంతోషాలతో చల్లంగ చూడాలని వేడుకొన్న కోహెడ ఎం పి టి సి ఖమ్మం స్వరూప వేంకటేశం. తెల్లవారుజాము నుండే పూజలు చేసిన భక్తులు.

ఎల్కతుర్తి గౌడ సంఘం అధ్యక్షునిగా గొడిశాల కుమారస్వామి

ఎల్కతుర్తి ఆగస్టు 21 (ప్రజామంటలు)

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని గీతపారిశ్రామిక సహకార సంఘం నూతన కమిటీ ని సంఘం ఆవరణలో సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గొడిశాల కుమారస్వామి, ఉపాధ్యక్షులుగా గొడిశాల రాజేష్, కార్యదర్శిగా జనగాని రాజయ్య, సభ్యులుగా కందాల మొగిలి, బుర్ర రవి, గొడిశాల కుమారస్వామి, కొత్తకొండ కుమారస్వామి, గొడిశాల సుమన్, గొడిశాల విక్రంలను ఎన్నుకున్నట్లు సంఘం బాధ్యులు ప్రకటించారు. నూతన కమిటీ కి సర్పంచ్ కొమ్మిడి నిరంజన్ రెడ్డి, వివిధ కుల సంఘాల బాధ్యులు శు భాకాంక్షలు తెలిపారు. సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని నూతన కమిటీ సభ్యులు తెలిపారు

ఘనంగా నాగుల పంచమి వేడుకలు

కోరుట్ల ఆగస్ట్ 21 (ప్రజామంటలు)

పవిత్ర మాసమైన శ్రావణ మాస నాగుల పంచమి వేడుకలు కోరుట్ల పట్టణ మరియు పరిసర గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. కోరుట్ల పట్టణం లోని అతి పురాతణమైన మహాదేవ స్వామి దేవాలయంలో ఆలయ ప్రధాన అర్చకులు పాలెపు కార్తీక్ భరద్వాజ శర్మ ఆధ్వర్యంలో విశేష అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఆర్చకులు మాట్లాడుతూ ఈ దేవాలయం చాణక్యుల కాలంలో నిర్మించబడినదని, ఆలయయంలోని శివలింగం పశ్చిమ దిశలో ఉంటుందని ఆలయ వెనుక భాగంలో సంతానం నాగేంద్ర స్వామి వెలసిన్నాడని ఇక్కడ మహా శివరాత్రి, నాగుల పంచమి వేడుకలు విశేషంగా జరుగుతాయని తెలిపారు. భక్తుల కొంగు బంగారంగా మహాదేవుడు వెలసిన్నాడని అన్నారు. భక్తులు నాగదేవతకు పాలు సమర్పించి తమను చల్లగా చూడాలని వేడుకొన్నారు. ఈ కార్యక్రమం లో ఆలయ అధ్యక్షులు గెల్లె గంగాధర్, కమీటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

దేశ ఐటీ, కమ్యూనికేషన్ రంగానికి నాంది వేసిన రాజీవ్గాంధీ టీపీసీసీ జనరల్ సెక్రటరీ అదం సంతోష్ కుమార్ ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

సికింద్రాబాద్ ఆగస్ట్ 21 (ప్రజామంటలు)

చిన్న వయస్సులోనే రాజీవ్ గాంధీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టి యువతకు ఆదర్శంగా నిలిచారని, నవభారత నిర్మాణానికి పునాది వేశారని, పంచాయతీరాజ్ చట్టం ద్వారా గ్రామాలు అభివృద్ధి చెందడానికి బాటలు వేశారని టీపీసీసీ జనరల్ సెక్రటరీ అదం సంతోష్ కుమార్ అన్నారు. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా సికింద్రాబాద్ నియోజకవర్గం వారాసిగూడా చౌరస్తాలో రాజీవ్ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించి, అక్కడి నుండి నామాలగుండు వరకు పాదయాత్ర చేపట్టారు. అనంతరం సంతోష్ మీడియాతో మాట్లాడుతూ...దేశం డిజిటల్ రంగంలో నేడు ముందుకు పోతుందంటే ఆనాడు రాజీవ్ గాంధీ కమ్యూనికేషన్ రంగాన్ని పరిచయం చేసి అభివృద్ధి చేయడమే కారణమన్నారు. దేశాన్ని ముందుకు తీసుకెళ్లడం కోసం వాణిజ్య వ్యాపార రంగాలలో అభివృద్ధి చేసి ప్రజలందరికీ అందుబాటులోకి తీసుకొచ్చారని సంతోష్ తెలిపారు. ఎన్ఎస్యూఐ రాష్ట్ర అధ్యక్షుడు అదం సృజన్ కుమార్, డివిజన్ అధ్యక్షులు అనిల్ కుమార్, జయరాజ్, అమర్నాథ్ గౌడ్, సందీప్ అబ్బు బాయ్, గౌస్, లింగా రెడ్డి, సతీష్, మహేందర్, దాము పాల్గొన్నారు

విజిలెన్స్ & ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులతో సమగ్ర విచారణ జరిపించండి

- బుగ్గారం సర్పంచ్, ఉప సర్పంచ్, పంచాయతీ కార్యదర్శులను వెంటనే సస్పెండ్ చేయండి - దుర్వినియోగం అయిన పూర్తి సొమ్ము రికవరీ చేయండి - ప్రజావాణిలో కలెక్టర్ కు గ్రామస్తుల పిర్యాదు

బుగ్గారం ఆగస్ట్ 21 (ప్రజామంటలు)

జగిత్యాల జిల్లా బుగ్గారం గ్రామ పంచాయతీలో నిధుల దుర్వినియోగంపై విజిలెన్స్ %డ% ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులతో సమగ్ర విచారణ జరిపించి దుర్వినియోగం అయిన మొత్తం సొమ్మును రికవరీ చేయాలని సోమవారం జగిత్యాల జిల్లా కలెక్టర్ ప్రజావాణిలో బుగ్గారం వాసులు పిర్యాదు చేశారు. నిధుల దుర్వినియోగం ఋజువై, లక్షలాది రూపాయలు రికవరీ కూడా అయినందున బుగ్గారం సర్పంచ్ మూల సుమలత - శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్, పంచాయతీ కార్యదర్శులను తక్షణమే సస్పెండ్ చేయాలని, వీరితో పాటు ఇతర బాధ్యులందరిపై చట్టపరమైన చర్యలు కూడా తీసుకోవాలని వారు కోరారు. విడిసి కోర్ కమిటీ చైర్మన్ చుక్క గంగారెడ్డి, కో - చైర్మన్ పెద్దనవేని రాగన్న లు 36 పేజీల ఆధారాలతో, ఏడు పేజీల పిర్యాదును అదనపు కలెక్టర్ శ్రీలత కు సోమవారం అందజేశారు. బుగ్గారం జిపిలో కోటికి పైగా నిధులు దుర్వినియోగం అయ్యాయని, అందులో రూ.50 లక్షలకు పైగా ఆధారాలు ఉన్నప్పటికినీ జిల్లా పంచాయతీ అధికారులను మచ్చిక చేసుకొని, వారిని అవినీతి మయం చేసి, రాజకీయ ప్రలోభాలతో వాటిని కప్పి పుచ్చుతూ, రాజకీయ ఒత్తిళ్లతో చట్టపరమైన చర్యలు జరుగకుండా చూస్తున్నారని పేర్కొన్నారు. సర్పంచ్, కార్యదర్శుల నుండి దుర్వినియోగం అయిన సొమ్ము లో కొంత అనగా రూ.4,42,761-00 రికవరీ కాగా అందులో కేవలం రూ.1,77,761-00 మాత్రమే రికవరీ అయ్యాయని, రూ.80,467-00 అభ్యంతర వ్యయంగా ఉందని జిల్లా కలెక్టర్ కు, గౌరవ లోకాయుక్త కు జిల్లా పంచాయతీ అధికారులు తప్పుడు నివేదిక అందజేశారని వారు సూచించారు. రికవరీ ల ఛలాన్ పత్రాల జిరాక్స్ ప్రతులను వారు అదనపు కలెక్టర్ కు అందజేసి వివరించారు. చేయని పనులకు చేసినట్లు, పాత పనులకు కొత్త బిల్లులు, దొంగ రికార్డులు సృష్టించి భారీ మొత్తంలో నిధుల దుర్వినియోగం చేశారని వారు అదనపు కలెక్టర్ కు స్వయంగా డిపివో ముందే వివరించారు. పోర్జరీ సంతకాలతో, సర్పంచ్ అధికారానికి మించి ఎక్కువ మొత్తాలకు దొంగ వోచర్లు సృష్టించి, దొంగ బిల్లులతో లెక్కలు సరిపెట్టి నిధులు అడ్డగోలుగా డ్రా చేసి దుర్వినియోగానికి పాల్పడ్డారని వారు ఆరోపించారు. నలుగురు డిపివో లు, ముగ్గురు విచారణ అధికారులు మూడున్నర ఏండ్లు గడిచినా బుగ్గారం జిపి లెక్కలు తేల్చక పోవడం పలు అనుమానాలకు తావిస్తోంది అన్నారు. రాజకీయ ప్రలోభాలతో పాటు అవినీతి అక్రమాలతోనే అధికారులు ఇలా వ్యవహరిస్తున్నారని, తప్పుడు. నివేదికలతో కాలక్షేపం చేస్తూ న్యాయస్థానాలను కూడా తప్పుద్రోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని వారు అదనపు కలెక్టర్ కు వివరించారు. ఇప్పటికైనా బాధ్యులందరిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. మిగతా నిధుల దుర్వినియోగాన్ని బయటకు తీసేందుకు తక్షణమే విజిలెన్స్ %డ% ఎన్ ఫోర్స్ మెంట్ తో బుగ్గారం జిపి నిధులపై విచారణ జరిపించి ప్రజల సొమ్మును కాపాడాలని వారు విజ్ఞప్తి చేశారు. నిధుల దుర్వినియోగం అయిన వాటి పూర్తి వివరాలతో పాటు, తగు ఆధారాలను కూడా అదనపు కలెక్టర్ కు అందజేశారు. వాటి మొత్తం సుమారు రూ.50 లక్షల పై మాటేనని, విజిలెన్స్ %డ% ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులతో విచారణ చేపడితే కోటికి పైగా దుర్వినియోగం బయటపడుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఇందులో సర్పంచ్, ఉప సర్పంచ్, పంచాయతీ కార్యదర్శులతో పాటు ఇతర ప్రజా ప్రతినిధులు, పలువురు అధికారులు కూడా చట్టపరమైన చర్యల్లో ఇరుక్కోక తప్పదని అన్నారు. అందుకే బుగ్గారం జిపి లో అతి భారీ మొత్తంలో నిధులు దుర్వినియోగం జరిగినా జిల్లా ఉన్నతాధికారులు కూడా రాజకీయ ప్రలోభాలకు, ఇతర ఒత్తిళ్లకు లోనై వారి అధికారాన్ని కూడా మైమరచి నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.

ఇటిక్యాలలో నూతన గ్రామపంచాయతీ ప్రారంభించి : సీఎం సహాయని చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

రాయికల్ ఆగస్ట్ 21 (ప్రజామంటలు)

మండలంలోని ఇటిక్యాల గ్రామంలో 20 లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించి, రూ. 5 లక్షలతో గ్రామంలో పల్లె ప్రకృతి వనం ప్రారంభించి, హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. అనంతరం గ్రామానికి చెందిన నలుగురు లబ్ధిదారులకు సీఎం సహాయనిది ద్వారా మంజూరైన లక్ష రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు అందజేసి,అనంతరం గ్రామంలో ముదిరాజ్,ఎస్టీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమి పూజ చేసి, గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సంధ్యారాణి సురేందర్ నాయక్ జడ్పిటిసి అశ్విని జాదవ్, సర్పంచ్ లావణ్య వేణు, మున్సిపల్ చైర్మన్ మోర హను మండ్లు, ఏఎంసీ చైర్మన్ రాణి సాయికుమార్, మండల పార్టీ అధ్యక్షులు కోల శ్రీనివాస్,ఉ ప అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, ఎంపీటీసీ ల ఫోరం నాగరాజు, ఉ పసర్పంచ్ చంద్రశేఖర్, గ్రామ శాఖ అధ్యక్షులు కోడిపల్లి స్వామి రెడ్డి,

మాజీ సర్పంచ్ లు నారాయణ గౌడ్, శ్రీనివాస్, జిల్లా రైతు బంధు సమితి నాయకులు సాయగౌడ్, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ కొల్లూరు వేణు, గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, యూత్ అధ్యక్షులు చంద్రశేఖర్, అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీ లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

దేశంలోనే మన ప్రజలకు చక్కటి వైద్యం అందిస్తున్నాం

ప్రభుత్వ డాక్టర్ల కృషి తోనే ఇవన్నీ సాధ్యం :మంత్రి హరీష్ రావు

సికింద్రాబాద్ ఆగస్ట్ 21 (ప్రజామంటలు)

కేసీఆర్ ప్రభుత్వ చొరవతో పాటు ప్రభుత్వ వైద్య సిబ్బంది వృత్తి నిబద్ధత కారణంగా తెలంగాణ రాష్ట్రం ప్రజలకు వైద్యంలో అత్యుత్తమ సేవలు అందిస్తూ, తెలంగాణ రాష్ట్రం దేశంలోనే పలు రికార్డులను నెలకొల్పుతుందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి టి.హరీష్ రావు అన్నారు. ఆదివారం గాంధీ ఆసుపత్రి ఆవరణలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల జాయింట్ ఫండ్స్ తో రూ 52 కోట్లతో నిర్మించిన 200 బెడ్స్ కలిగిన ఎంసీహెచ్ (మాత, శిశు ఆసుపత్రి) భవనాన్ని ఆయన ప్రారంభించారు. అలాగే గాంధీ కొత్త డైట్ క్యాంటీన్ భవనాన్ని ప్రారంభించారు. రాష్ట్రంలోని 33 జిల్లాలకు సంబందించిన 33 నియోనాటల్ అంబులెన్స్ లను ప్రారంభించిన అనంతరం మీడియాతో హరీష్ మాట్లాడుతూ.... సీఎం కేసీఆర్ ఆదేశాలతో ప్రభుత్వం, మాతా శిశు మరణాలను మరింత తగ్గించే దిశగా తెలంగాణ ప్రభుత్వం 3 మదర్ అండ్ చైల్డ్ కేర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ (ఎంసీహెచ్) నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. ఇందులో ఒకటి నిమ్స్‌లో, రెండోది అల్వాల్‌లో నిర్మిస్తున్న టిమ్స్ పరిధిలోది, కాగా మూడోది గాంధీ ఎంసీహెచ్ అని అన్నారు. మూడు సూపర్ స్పెషాలిటీ ఎంసీహెచ్ ఆసుపత్రుల్లో మాతా, శిశువులకు అన్ని రకాల మల్టీపుల్ మెడికల్ ట్రీట్మెంట్ అందుతున్నారు. గర్భిణులకు డయాలసిస్ అవసరం పడితే ఉన్నచోటనే డయాలసిస్ అందించేందుకు ఎంసీహెచ్ హాస్పిటల్‌లోనే డయాలసిస్ కేంద్రాన్ని అందుబాటులోకి తెచ్చామన్నారు. గుండె, కిడ్నీ, కాలేయం, న్యూరో తదితర మల్టిపుల్ వ్యాధులతో బాధపడే తల్లులకు, పుట్టుకతోనే వచ్చే వివిధ రకాల సమస్యలతో బాధపడే శిశువులకు ఈ 'మదర్ అండ్ చైల్డ్ కేర్' సెంటర్‌లో సూపర్ స్పెషాలిటీ వైద్యం అందుతుందని మంత్రి హరీష్ రావు అన్నారు. వెంటిలేటర్లు, గుండె పరీక్షల కోసం 2డి-ఎకో యంత్రాలు, కొల్పోస్కోపి, ల్యాపరోస్కోపి తదితర యంత్రాలను సైతం ఏర్పాటు చేశామన్నారు. ప్రస్తుతం గాంధీలో ఉన్న 300 బెడ్స్ తో పాటు కొత్తగా మరో 200 బెడ్స్ అందుబాటులోకి వచ్చాయని అన్నారు. అప్పుడే పుట్టిన శిశువులను అత్యవసర సమయాల్లో ఆసుపత్రులకు చేరవేసి తద్వారా సకాలంలో చికిత్స అందించేందుకుగాను నియోనాటల్ అంబులెన్స్ తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. రూ. 8 కోట్ల 7 లక్షలతో 33 జిల్లాలకు గాను 33 అంబులెన్స్ లను అందుబాటులోకి తెచ్చామన్నారు. నియోనాటల్ అంబులెన్స్ లో ట్రాన్స్ ఫోర్టు ఇంక్యుబేటర్, నియోనాటల్ ట్రాన్స్పోర్టు వెంటిలేటర్, ఆక్సిజన్ హ్యుమిడిఫైయర్, ఫల్స్ ఆక్సిమీటర్, సిరంజి పంప్, సక్షన్ ఆపరేటస్ , ఏసీ సౌకార్యాలు ఉ ంటాయన్నారు. ఇప్పటివరకు 14 లక్షల మందికి కేసీఆర్ కిట్ లను, 6 లక్షల మందికి న్యూట్రీషన్ కిట్ లను ఏడాదికి రెండుసార్లు అందచేశామన్నారు. పెట్ల బురుజు, గాంధీ ఆసుపత్రిలో ఇన్ఫర్టిలిటి సెంటర్ ప్రారంభిస్తున్నాము. ఆర్గాన్ ట్రాన్స్ ప్లాంట్ సెంటర్ ప్రారంభిస్తున్నాము. ఫస్ట్ టైమ్ గాంధీలో బ్రెయిన్ డెడ్ అయిన ఓ వ్యక్తి లివర్ ను రిట్రీవర్ చేసి, ఉస్మానియా ఆసుపత్రిలోని మరో పేషంట్ కు అందచేసిటన్లు మంత్రి తెలిపారు. సీఎం చొరవతో పాటు రాష్ట్రంలోని ప్రభుత్వ వైద్యుల కృషి, వారి వృత్తి నిబద్ధతోనే కరోనా సమయంలో గర్భిణీలకు వైద్య సేవలు అందించి, వేలాది మంది మహిళలను కాపాడారని అన్నారు. క్వాలిటీ మేనేజ్ మెంట్, హెల్త్ ఆండ్ మేనేజ్మెంట్ విభాగంలో గాంధీ ఆసుపత్రికి తొలిసారిగా వచ్చిన ఐఎస్ఓ సర్టిఫికెట్ ను మంత్రి సూపరింటెండెంట్ ప్రొ.రాజారావుకు అందచేసి, అభినందించారు. గాంధీ మెడికల్ కాలేజీలో 33 అంబులెన్స్ లను ప్లాగ్ ఆఫ్ చేసి ప్రారంభించిన అనంతరం బయటకు వస్తున్న మంత్రి కాన్వాయ్ కు ఎదురుగా అప్పుడే వచ్చిన అత్యవసరం అంబులెన్స్ కు దారి ఇవ్వకపోవడంతో కొద్ది సేపు అంబులెన్స్ లో రోడ్డుపైనే నిలిచిపోయింది.

ఈ ఘటనను పలువురు చూసి, ఇదేమిటని చర్చించుకున్నారు. కార్యక్రమంలో మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్, ఎమ్మెల్సీలు సురభి వాణిదేవి, మీర్జా రహమత్ అలీ బేగ్, ఎమ్మెల్యే ఎం. గోపాల్, మెడికల్ ఆండ్ హెల్త్ ప్రిన్సిపల్ సెక్రటరీ సయ్యద్ అలీ రిజ్వి, జిల్లా కలెక్టర్ అనుదీప్, డిప్యూటీ మేయర్ ఎం. శ్రీలత, ఉస్మానియా సూపరింటె ండెంట్ డా. నాగేందర్, డిప్యూటీ సూపరింటెండెంట్ డా. శోభన్ బాబు, ఆర్ఎంవోలు డా. జయకృష్ణ, డా. వెంకటరమణ, టీఎస్ ఎంఎస్ఐడీసీ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నాగులపేట లో నాగుల పంచమి వేడుకలు

కోరుట్ల రూరల్ ఆగష్టు 21 (ప్రజామంటలు)

కోరుట్ల మండలం నాగులపేట గ్రామంలో నాగుల పంచమి వేడుకలు ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మన్న గారి కిషన్ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం పుణ్యహ వాచనం, గౌరీ, గణపతి పూజ నవగ్రహ కలష స్థాపన మూల మూర్థులకు విశేష అభిషేకాలు అర్చకులు బ్రహ్మన్న గారి సీతారాములు శర్మ, చింత సునీల్ స్వామి జరిపారు. ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షులు సింగిరెడ్డి నవీన్ రెడ్డి, కోశాధికారి బోడుకం నాగరాజు లు ఆలయ ప్రాశస్త్యము గురించి వివరిస్తూ ఈ దేవాలయంలో ఉన్న నాగులమ్మ విగ్రహాలు స్వయంభూగా వెలసినవని సంతాన, వివాహ నాగ దేవతగా పేరు గాంచినదని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మ వారి పాలు సమర్పించుకొన్నారు.

కొత్త నోటిఫికేషన్ రద్దుచేసి మమ్మల్ని రెగ్యులరైజ్ చేయాలి

- బోనమెత్తిన ఏఎన్ఎంలు రెగ్యులర్ చేయాలని నిరసన

జగిత్యాల ఆగస్ట్ 21 (ప్రజామంటలు)

రాష్ట్ర ప్రభుత్వం జూలైలో ఏఎన్ఎంల రిక్రూట్మెంట్ల కోసం విడుదల చేసిన కొత్త నోటిఫికేషన్ ను రద్దు చేసి 16 ఏళ్లుగా విధులు నిర్వహిస్తున్న మమ్మల్ని రెగ్యులరైజ్ చేయాలని తెలంగాణ ఏఎన్ఎంల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాండ్ల మధురిమ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఏఎన్ఎంలు తమ సర్వీస్ ను క్రమబద్ధికరించాలని డిమాండ్ చేస్తూ 6 రోజులుగా జగిత్యాల ఆర్డీఓ కార్యాలయం ముందు చేపట్టిన నిరసన కార్యక్రమంలో భాగంగా సోమవారం బోనాలు ఎత్తి ఏఎన్ఎంలు రాష్ట్ర ప్రభుత్వానికి నిరసన తెలిపారు. బోనాలు ఎత్తుకుని సమ్మె శిబిరం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు జిల్లా నుండి పెద్ద ఎత్తున తరలివచ్చిన ఏఎన్ఎంలు ప్రభుత్వ తీరును నిరసిస్తూ కొద్దిసేపు నిరసన తెలిపారు. నోటిఫికేషన్ రద్దు చేసి, ఏలాంటి షరతులు లేకుండా రెగ్యులరైజ్ చేయాలని మధురిమ డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఏఎన్ఎంలు ఐక్యంగా ఉండి హక్కుల కోసం పోరాడితే హక్కులు సాధించుకోవచ్చని తెలిపారు. నిరసనలో ఎలిజబెత్ రాణి, రమాదేవి, మేరీ, పి.శిరీష, ఏ.పద్మ, కోమల, శిరీష, జమున, శారద, చిలుకమ్మ, నీరజ, స్వరూప, గణిత, ఊర్మిళ, సరోజ, రజిత, సరోజ, సౌజన్య, సుశీల, సునీత, సంధ్య, జయప్రద, పుష్ప, సమతా, రజితబాయి, సుమలత, భాగ్య, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

కుష్టువ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించాలి

మల్యాల 31 ప్రజా మంటలు)

కుష్ఠ వ్యాధి నిర్మూలన కార్యక్రమం, సర్వే లో భాగంగా స్టేట్ కోఆర్డినేటర్ డా. సంపత్ కుమార్ గాంధీ హాస్పిటల్ ముత్యంపేట గ్రామాన్ని సందర్శించినారు, ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ.... అన్ని గ్రామాల్లో సర్వే పకడ్బందిగా చేయాలి అన్నారు. ఒక్క కేసు తప్పిపోయిన కేసెస్ లోడ్ పెరిగే అవకాశం ఉంది. ఎర్లీ స్టేజి లోనే కుష్ఠ వ్యాధిగ్రస్థులను గుర్తిస్తే అంగవైకల్యం రాకుండ కాపాడవచ్చు అన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి సర్వే బాగా చేయండి అని అన్నారు. ఈ ప్రోగ్రాం లో జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా. శ్రీనివాస్, డా. మౌనిక, డీపీఏం ఓ దేవిసింగ్, పీహెచ్ఎన్ నాగలక్ష్మి, హెచ్ఈఓ రమేష్, ఆశాలు పాల్గొన్నారు

జగిత్యాల నియోజకవర్గ ఎమ్మెల్యేగా ప్రస్తుత ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ కు మరొకసారి అవకాశం కల్పించిన బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి కేసీఆర్ కి ధన్యవాదాలు తెలుపుతూ జగిత్యాల కొత్త బస్టాండ్ వద్ద బాణాసంచాతో సంబరాలు జరిపిన జగిత్యాల పట్టణ బిఆర్ఎస్ నాయకులు.

ఆరోగ్య శ్రీ లబ్ధిదారులకు డిజిటల్ కార్డులు ప్రతి ఒక్కరూ రేషన్ కార్డుతో ఈకేవైసి పూర్తి చేసుకోవాలి

- సిఎస్సి జనగామ జిల్లా మేనేజర్ సిరిసిల్ల అరుణ్ కుమార్

జనగామ ఆగస్ట్ 21 (ప్రజామంటలు)

రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి రూ. 5 లక్షల రూపాయల విలువ గల ఆరోగ్య సేవలను అందించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యశ్రీ కార్డులను అందిస్తుందని కామన్ సర్వీస్ సెంటర్ జనగామ జిల్లా మేనేజర్ సిరిసిల్ల అరుణ్ కుమార్ తెలిపారు. ఈ మేరకు జనగామలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ....ఆరోగ్యశ్రీ డిజిటల్ కార్డులు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తీసుకోవాలని, ఈ కార్డులు కావలసినవారు మీ దగ్గరలోనే కామన్ సర్వీస్ సెంటర్ కు వెళ్లి మీ రేషన్ కార్డు , ఆధార్ కార్డు, నెంబర్ ఫోన్ నెంబర్ వివరాలను అందించి ప్రతి ఒక్కరు తమ ఫోటోను దిగి అక్నాలజీ మెంట్ నెంబర్లను పొందగలరు. ఈవిధంగా దిగిన వారికి త్వరలోనే ప్రభుత్వం కార్డులను అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. అలాగే గతంలో ఆయుష్మాన్ భారత్ ద్వారా ఫోటోలు దిగిన వారు ప్రస్తుతం దిగవలసిన పనిలేదని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ ఆరోగ్యశ్రీ సేవలను ఒకే వ్యవస్థ కిందకు తీసుకువచ్చిన తరుణంలో తెలంగాణ ప్రభుత్వం పేరున ఆరోగ్యశ్రీ కార్డులను అందించడం జరుగుతుందని, ఆలస్యం చేయకుండా మీదగ్గరలోని కామన్ సర్వీస్ సెంటర్లలో ఈసేవలను పొందగలరని జిల్లా ప్రజలకు తెలిపారు. ఈ సమావేశంలో కామన్ సర్వీస్ సెంటర్ మేనేజర్ బృందం పాల్గొన్నారు.

ఎన్‌హెచ్‌ఆర్‌సి జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శిగా బొట్ల సుమతి

జనగామ ఆగస్ట్ 21 (ప్రజామంటలు)

జాతీయ మానవ హక్కుల కమిటీ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పట్టణానికి చెందిన ఉద్యమకారినీ తెలంగాణ వికలాంగుల వేదిక రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు బోట్ల సుమతిని జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య ప్రకటించారు. ఈ సందర్భంగా సుమతి మాట్లాడుతూ అవకాశం ఇచ్చిన జాతీయ చైర్మన్ యాసిన్, రాష్ట్ర అధ్యక్షుడు డా. మొగుళ్ళ భద్రయ్య, జిల్లా అధ్యక్షుడు మినాలాపురం జెలెందర్ , రాష్ట్ర ప్రచార కార్యదర్శి యాసారపు కరుణాకర్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చాడగొండ రమేష్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా అధ్యక్షులు జలంధర్ ఆధ్వర్యంలో త్వరలో జిల్లాల్లోని ఆన్ని కమిటీలను పూర్తి చేస్తామని సుమతీ స్పష్టం చేశారు.

ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజావాణి :అదనపు కలెక్టర్ బి.ఎస్. లత

జగిత్యాల ఆగస్టు 21 (ప్రజామంటలు)

ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ బి.ఎస్ లత తెలిపారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో వివిధ సమస్యలపై ప్రజలు అందజేసిన 21 దరఖాస్తులను అదనపు కలెక్టర్ రెవిన్యూ బిఎస్ లత స్వీకరించి సత్వర పరిష్కారం దిశగా సంబంధిత అధికారులకు ఎండార్స్మెంట్ చేశారు. ఈ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ రెవెన్యూ మాట్లాడుతూ.... ప్రతి సోమవారం కలెక్టర్ కార్యాలయానికి వచ్చి వివిధ సమస్యలపై ప్రజలు అందించిన దరఖాస్తులపై ప్రభుత్వ నియమ నిబంధనలకులోబడి పరిష్కార దిశగా చర్యలు తీసుకు%శీ%టున్నట్టు తెలిపారు. ప్రజా సమస్యలే ధ్యేయంగా అధికారులు పనిచేయాలని ప్రజలు అందించిన దరఖాస్తులపై అధికారులు క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి వారి సమస్య నిజమైనదా, కాదా? అనే విషయాన్ని పరిశీలించి లబ్ధిదారులకు న్యాయం చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ప్రవాస్ యోజన

నర్మెట్ట ఆగస్టు 21 (ప్రజామంటలు)

బిజెపి మండల అధ్యక్షుడు ధరావత్ రాజు నాయక్ ఆధ్వర్యంలో స్థానిక కేఎస్ఆర్ ఫంక్షన్ హాల్ లో ఉమ్మడి నర్మెట్ట మరియు తరిగొప్పుల రెండు మండలాల ఎమ్మెల్యే ప్రవాస్ యోజన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ధరావత్ రాజు నాయక్ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా కర్ణాటక ఎమ్మెల్యే సిద్దు సవాడి, బిజెపి జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంత రెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బేజడి బీరప్ప హాజరయ్యారు. ముఖ్యఅతిథులు కార్యకర్తల్ని ఉద్దేశించి మాట్లాడుతూ.... 2024 లో దేశంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడటంలో ఎలాంటి సందేహం లేదని కాబట్టి తెలంగాణ రాష్ట్రం లో కూడా డబుల్ ఇంజన్ సర్కారునూ తేవడమే భారతీయ జనతా పార్టీ లక్ష్యం అని వారు అన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడిలా పనిచేసి తెలంగాణలో భారతీయ జనతా పార్టీని అధికారంలోకి తీసుకువచ్చే విధంగా కృషి చేయాలని ఆయన అన్నారు. రాష్ట్రంలో బీజేపీ సర్కార్ వస్తే ఆవాస్ యోజన ద్వారా ఇతర రాష్ట్రాలలో లాగా ఇల్లు లేని ప్రతి పేదవారికి ఇల్లు కట్టిస్తుందని, రాష్ట్రంలో ఆయుష్మన్ భారత్ పథకం ద్వారా అర్హులైన అందరికీ 5 లక్షల వరకు వైద్య సదుపాయం కల్పిస్తుందని, ప్రకృతి వైపరీత్యాల తో పంట నష్టపోయే రైతులకు ఫసల్ భీమా యోజన అమలు చేస్తుందని, ఇప్పటికే రైతులకు కిసాన్ సమ్మాన్ నిధితో పాటు అనేక సబ్సిడీలు అందిస్తుందని, విద్య రంగంలో సదుపాయాలను మెరుగుపరచడంతో పాటు ఉన్నత విద్యకు అవసరమయ్యే ఆర్థిక సహకారం అందిస్తుందని, కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలో అన్ని వర్గాలకు లబ్ధి చేకూరేలా సంక్షేమ పథకాలు తీసుకొస్తుంది అని తెలిపారు. ప్రతి కార్యకర్త మన ప్రధానమంత్రి మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు గురించి ప్రతి గడపకు గడపకు వెళ్లి ప్రజలకు వివరించాలని అలాగే టీఆర్ఎస్ ప్రభుత్వం వైఫల్యాలు అసమర్థ అవినీతి నిరంకుశ పాలన గురించి కూడా ప్రజలకు వివరించాలని ఆయన అన్నారు. కార్యకర్తలందరూ సమష్టిగా శ్రమించి జనగామ లో బీజేపీ ఎమ్మెల్యే గెలిపించుకోవలని రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వ ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చౌడ రమేష్, తరిగొప్పుల మండల అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్ యాదవ్, అసెంబ్లీ కన్వీనర్ బల్ల శ్రీనివాస్, కో కన్వీనర్ లక్ష్మారెడ్డి, జిల్లా కార్యదర్శి అనిల్ కుమార్, సీనియర్ నాయకులు శశిధర్ రెడ్డి, దళిత మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బండ ప్రసాద్, మండల కార్యదర్శిలు ధరావత్ వినోద్, గంగం ప్రభాకర్ రెడ్డి, కిషన్ మూర్చ మండల అధ్యక్షులు జంగిటి నాగేశ్వర్, బీజేవైఎం మండల అధ్యక్షులు పోలు రాజు, బీజేవైఎం ఉపాధ్యక్షులు రాజు యాదవ్, అవినాష్, బీజేవైఎం ప్రధాన కార్యదర్శి రంజిత్, శక్తి కేంద్ర ఇన్చార్జిలు, మండల సోషల్ మీడియా కన్వీనర్లు బూత్ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అనుమతులు లేకుండా నడుస్తున్న వాటర్ ప్లాంట్లపై చర్యలు తీసుకోవాలి

జనగామ ఆగస్టు 21 (ప్రజామంటలు)

జనగామ జిల్లా కేంద్రంలో అనుమతులు లేకుండా నడుస్తున్న వాటర్ ప్లాంట్ పై చర్యలు తీసుకోవాలని జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి యాసారపు కరుణాకర్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ....జనగామ పట్టణంలో ఎలాంటి అనుమతులు లేకుండా నడుస్తున్న వాటర్ ప్లాంట్ ల మీద చర్యలు తీసుకోవాలని జనగామ మున్సిపల్ కమిషనర్ కి పలు దపాలు పిర్యాదు చేయగా కమిషనర్ ఎలాంటి చర్యలు తీసుకోకుండా విధుల పట్ల అలసత్వం వహించిందన్నారు. కమిషనర్ ఏలాంటి చర్యలు తీసుకోకపోవడం తో సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రజావాణిలో కలెక్టర్ కి పిర్యాదు చేశామన్నారు. చీటాకొడుర్ రిజర్వాయర్ ద్వారా సరఫరా అవుతున్న నీరు బట్టలు పిండుకోవడానికి, బాత్రూం లలో వాడడానికి ఉపయోగిస్తున్నారని తెలిపారు. నెల నెలా లక్ష ల రూపాయల ప్రజాధనం వృధా గా అయిపోతున్నదని మున్సిపల్ సిబ్బంది వాటర్ ప్లాంట్ ల యాజమాన్యాలతో కుమ్మక్కై నీటిని శుద్ధి చేయని కారణంగా ప్రజలు నీటిని కొనుక్కునే పరిస్తితి ఏర్పడిందని విమర్శించారు.

ఇప్పటికైన కలెక్టర్ అనుమతులు లేకుండా నడుస్తున్న వాటర్ ప్లాంట్ ల ను మూసివేయాలని, చీటా రిజర్వాయర్ నుండి సరఫరా అవుతున్న నీటిని శుద్ధి చేసి ప్రజలు త్రాగే విధంగా చూడాలని కోరారు.

మహిళలను వ్యాపారవేత్తలుగా మార్చడమే లక్ష్యం

- టీపీసీసీ మెంబర్ మర్రి ఆదిత్య రెడ్డి

సికింద్రాబాద్ ఆగస్ట్ 21 (ప్రజామంటలు)

ప్రతి ఒక్క మహిళను వ్యాపారవేత్తగా మార్చడమే నా లక్ష్యమని ఎంసీఆర్ఎఫ్ ఛైర్మన్, టీపీసీసీ సభ్యులు మర్రి ఆదిత్య రెడ్డి అన్నారు. రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా నియోజకవర్గం పరిధిలోని 6 డివిజన్లలో ఘనంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. రామ్‌గోపాల్‌పేట్‌లోని ఓల్డ్ గాస్ మండీలో దాదాపు 100 మంది మహిళలకు ప్రెషర్ కుక్కర్లు పంపిణీ చేశారు. స్థానిక ఉప్పలమ్మ దేవాలయంలో అమ్మవారికి చీరలు సమర్పించారు. ఆలయానికి సీలింగ్ ఫ్యాన్లు అందజేశారు. విక్టోరియా రాణిగంజ్‌లో 240 మందికి నిత్యావసర సరకులు అందజేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం బస్తీ ప్రజల బాగోగులు మరిచిందని, బడాబాబులకు అండగా నిలుస్తుందని ఆదిత్యరెడ్డి విమర్శించారు. తదనాంతరం అంబేద్కర్ నగర్‌లో 300 మందికి టిఫిన్ బాక్సులు, యువతకు క్రికెట్ కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక మహిళలతో ఆప్యాయంగా ముచ్చటించారు. మర్రి చెన్నారెడ్డి ఫౌండేషన్ తరఫున వినూత్నమైన నైపుణ్య శిక్షణ తరగతులు అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. వీటి ద్వారా మహిళలకు నాణ్యమైన నైపుణ్యాలు అందించి వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దుతామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆర్థిక సమస్యలతో బాధపడుతున్న ఓ మహిళకు తక్షణ సాయంగా రూ.5 వేలు అందజేశారు. అనంతరం ఐడీహెచ్ కాలనీతో రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. బోయిగూడ, బన్సీలాల్ పేట్, పాటిగడ్డ, ఓల్డ్ కస్టమ్ బస్తీ, వాకర్ నగర్, అమీర్ పేట్, కుమ్మరి బస్తీ, ఎస్ఆర్ నగర్, పద్మారావు నగర్ తదితర ప్రాంతాల్లో కుక్కర్లు, టిఫిన్ బాక్సులు, విద్యా సామగ్రి, నిత్యావసర సరుకులు వందలాది మందికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో త్రికాల మనోజ్ కుమార్, ఎన్. విఠల్, డా.శివకుమార్ లాల్, వేద్ ప్రకాశ్ యాదవ్, చందు, చక్రం, సంజయ్ కుమార్, జగదీశ్, బసవరాజ్, కృష్ణ, రమేశ్, మహేశ్, శ్రీను ముదిరాజ్, నసీర్(అడ్డు), శంషోద్దీన్, సాయి, సత్యనారాయణ, శైలేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ధర్మపురి లో టీజేఎల్ఏ అధ్యక్షులు కనక చంద్రం

ధర్మపురి ఆగస్ట్ 21 (ప్రజామంటలు)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ జూనియర్ కళాశాలల టీ జేఎల్ఏ 711 రాష్ట్ర అధ్యక్షులు కనక చంద్రం లక్ష్మీనరసింహ స్వామి ని దర్శించుకొన్నారు. వీరికి బీర్పూర్, ధర్మపురి ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం దేవస్థానం తరుపున వారికి శాలువాతో సన్మానించి స్వామివారి ప్రసాదములు అందజేశారు అనంతరం ధర్మపురి ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించారు. ధర్మపురి మరియు బీర్పూర్ ప్రభుత్వం జూనియర్ కళాశాల అధ్యాపకులు వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి దరిపెల్లి నగేష్ అధ్యాపకులు విజయేందర్ రావు, నరేందర్ రెడ్డి, బీర్పూర్ కళాశాల అధ్యాపకులు బుక్క మహేష్, మెండు సతీష్, ధర్మపురి ప్రభుత్వ జూనియర్ కళాశాల సీనియర్ అధ్యాపకులు చల్ల రామయ్య, ఆడెపు మహేష్, చల్ల గంగన్న, మామిడి శ్రీనివాస్, చెట్టిపెల్లి రజిత పాల్గొన్నారు.

16 రోజులకు చేరుకున్న ఏఎన్ఎంల నిరసన దీక్షలు

జనగామ ఆగస్ట్ 21 (ప్రజామంటలు)

జనగామ జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందుగా ఏఐటియుసి రాష్ట్ర పిలుపుమేరకు ఏఎన్ఎంలు చేస్తున్న నిరసన దీక్షలు 16 రోజులకు చేరుకున్నాయి. మద్దతుగా జిల్లా ఏఐటీయూసీ సంఘం నాయకులు అధ్యక్షులు కిమిడి మల్లయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాస్ మాట్లాడుతూ.... కరోనా టైంలో ఎండనక వాననక ఏఎన్ఎంలు రాష్ట్రంలో ఉన్న ప్రజలకు ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని సేవ చేశారన్నారు. ఆరోజు వాళ్లను దేవుళ్ళతో పోలిచిన కేసీఆర్ ఈరోజు వాళ్ళ కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ఇప్పుడు వారిని పట్టించుకోకపోవడం చాలా బాధాకరమని, ఈ విషయంలో 2 ఎఎన్ఎం ఎలాంటి పరీక్షలు లేకుండా క్రమబద్ధీకరించాలని అదేవిధంగా నోటిఫికేషన్ రద్దు చేయాలని వారిని రెగ్యులరేషన్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా సంఘం నాయకురాలు పాతూరి సుగుణమ్మ, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు రావుల సదానంద్, మోటే శ్రీశైలం, గోల్కొండ నాగరాజు పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యా రంగాన్ని నాశనం చేస్తున్న టిఆర్ఎస్ ప్రభుత్వం

జనగామ ఆగస్టు 21 (ప్రజామంటలు)

భారతీయ విద్యార్థి ఫెడరేషన్ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ ప్రభుత్వ విద్యారంగా సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కలెక్టరేట్ల కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎల్ మూర్తీ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యారంగాన్ని ముఖ్యంగా ప్రభుత్వ విద్యారంగాన్ని పూర్తిగా విస్మరించిందన్నారు. గత మూడు సంవత్సరాల నుండి 51,751 కోట్ల స్కాలర్షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకుండా పేద విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటుందని ఆవేదనపడ్డారు. రాష్ట్రం ఏర్పడినప్పుడు ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అమలు చేస్తామని పథకాన్ని ప్రవేశపెట్టారే తప్ప ఇప్పటివరకు ఆ పథకం అమలు జరిగింది లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం, జిల్లా అధ్యక్షుడు సందీప్, జిల్లా నాయకులు పొదల లవ కుమార్, రమేష్, యకన్న రంజిత్, కార్తీక్, మోహన్, ఉట్కూరి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీలు ప్రకటించే వరకు పట్టణ, మండలాల కాంగ్రెస్ కమిటీలు యధావిధిగా కొనసాగుతాయి

జనగామ ఆగస్ట్ 21 (ప్రజామంటలు)

నూతన కమిటీలు ప్రకటించే వరకు పట్టణ మండలాల కాంగ్రెస్ కమిటీలు యధావిధిగా కొనసాగుతాయని జనగామ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అనేది చాలా చరిత్ర కలిగిన క్రమశిక్షణ కలిగిన పార్టీయని,పార్టీలో ప్రతి నిర్ణయం అందరితో చర్చించాక నిర్ణయం తీసుకుంటారన్నారు. నాలుగు పార్టీలు తిరిగి వచ్చిన వారికి కాంగ్రెస్ పార్టీ విది విధానాలు పట్ల సిద్ధాంతల అవగాహనా లేకపోవడంతో ఇలాంటి ప్రకటనలు చేస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ శిక్షణ తరగతులకు వెళ్ళాల్సిన అవసరం ఉందన్నారు. ఈ రోజు వివిధ పత్రికలలో వచ్చినట్టు అన్ని కమిటీలు రద్దు అని డీసీసీ అధ్యక్షులు తెలపడం హాస్యాస్పదం అవగాహనా రాహిత్యమని, కొత్తగా కమిటీలు వేయాలంటే స్థానిక బూత్ స్థాయి నేతల నుండి గ్రామ మండల పట్టణ నియోజక వర్గ నాయకులతో కార్యకర్తలతోచర్చించి అభిప్రాయాలు తీసుకోని పీసీసీకి పేర్లు పంపించి పీసీసీ ఆమోదం పొందిన తరువాత కమిటీలు ప్రకటిస్తారని, కానీ ఒక డీసీసీ అధ్యక్షులు ఏకపక్షంగా నిర్ణయం తీసుకునే అధికారం ఉండదని,నూతన కమిటీలు ప్రకటించే వరకు పాత కమిటీలు కొనసాగుతాయని, అందరి అభిప్రాయాలను తీసుకొని ఒంటెద్దు పోకడలకు పోకుండా పాత కొత్త కలయికతో కమిటీలు వేసి పార్టీ సంస్థగత బలోపేతానికి కృషి చేయాలని శ్రీనివాస్ ప్రకటనలో కోరారు.

గుమ్మ గుమ్మ గుమ్మడిల్ల వీడియో సాంగ్ ప్రోమో పోస్టర్ రిలీజ్ చేసిన ప్రముఖ సినీనటులు కంచరపాలెం రాజు

జనగామ ఆగస్ట్ 21 (ప్రజామంటలు)

జనగామ సాయికిరణ్ ట్యూన్స్ చిత్రీకరించిన గుమ్మ గుమ్మ గుమ్మడిల్ల సరికొత్త జానపద గీతం ప్రోమోను ప్రముఖ సినీనటులు కంచరపాలెం రాజు సోమవారం జనగామలో రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ జనగామ జిల్లా వాసులు సాంకేతిక వర్గం చేసిన ఈ వీడియో సాంగ్ కు ప్రజలంతా ఆదరించాలని కోరారు. పాట సమర్పకులు చిలుమోజు సాయికిరణ్ మాట్లాడుతూ జనగామ, చీటాకోడూర్, వడ్లకొండ, గానుపహాడ్ పరిసర గ్రామాల్లో ఈ సరికొత్త జానపద వీడియో సాంగ్ ను చిత్రకరించమన్నారు. ఈ పాటను ప్రతి ఒక్కరు జెఎస్ కె ట్యూన్స్ ఛానల్ ను సబ్స్ క్రైబ్ చేసుకోవాలని కోరారు. ఈ వీడియో గేయ రచన చిలుమోజు సాయికిరణ్, నిర్మాత చిలుమోజు అనిత దక్షిణామూర్తి, దర్శకత్వం పన్నీరు విజయం, చాయగ్రహణం నేనావత్ దశరథ నాయక్, సంగీతం కాయితోజు ప్రవీణ్ సమకూర్చగ, ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో సినీ నటులు కంచరపాలెం రాజు, దర్శకులు మరిపెల్లి మోహన్, నటుడు సుభాష్, గాయకులు దిలీప్ దేవ్గన్, యూట్యూబ్ నటుడు గడ్డం రాజు,నీహారిక,రాజ్ కుమార్, శంకర్ మరియు తదితర యుట్యూబ్ ఫేం ఆర్టిస్ట్స్ పాల్గొన్నారు. ఈ జానపద పాటలో నటినటులు బబ్లు జాన్, బొడ్డు సౌజన్య, గుడికందుల కృష్ణ, బలగం వీణ, నర్సింగరావు, భూమిక రెడ్డి పాత్రలు పోషించారు.

కంపెనీలపై అజమాయిషీ ఏది?

ప్రభుత్వ అజమాయిషీ లేకపోవడంతో ప్రైవేట్ కంపెనీల్లో ఉద్యోగాలకు రక్షణ లేకుండ ఆపోయింది. ఉద్యోగాల్లో తీసుకుంటున్న సందర్భంగా సవాలక్ష నిబంధనలు పెడుతున్న కంపెనీలు...ఉద్యోగాల తొలగంపును సునాయాసంగా చేపడుతున్నాయి. ఎలాంటి నోటీసులు కూడా లేకుండా మీ సేవలు అవసరం లేదన్న రీతిలో తొలగిస్తున్నాయి. మంచి కంపెనీలు కదా అని కంపెనీల్లో చేరిన ఉద్యోగులకు దినదినగండంగా ఉద్యోగాలు మారాయి. ఎప్పుడు తొలగిస్తారో తెలియదు. నమ్మకంతో ఉద్యోగంలో చేరినా ఎప్పటివరకు ఉంటామో తెలియని పరిస్థితి ఉంది.పెరుగుతున్న ధరలతో మార్కెట్‌లో ఇప్పటికే తీవ్ర సంక్షోభం నెలకొంది. అయినా కిమ్మనకుండా ఇచ్చిన ఉద్యోగం తీసుకుని పనిచేస్తున్నారు. కార్మిక శాక ఉద్యోగాల తొలగింపును పెద్దగా పట్టించుకోవడం లేదు. పనిగంటలపై నిబధంనులు లేవు. కార్మిక వేధింపులు పట్టడం లేదు. ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లుగా ఉంటున్నాయి. దేశీయంగానూ కార్మిక చట్టాలను టెక్ కంపెనీలు అమలు చేసేలా కఠిన చర్యలు చేపట్టాలి. కంపెనీలకు భారీగా రాయితీలు ఇస్తున్న ప్రభుత్వాలు ఉద్యోగాల తొలగింపుపై కంపెనీలను నిలదీయాలి. కఠిననిబంధనలు విధించాలి. లాభాలు తింటూ పోవడం కాదు..ఉద్యోగ భద్రత కల్పించాల్సిన బాధ్యత కంపెనీలదే అని స్పష్టంగా తెలియచేయాలి. ఇష్టం వచ్చినట్లుగా తొలగిస్తే వారికి అండగా ఉన్నామన్న విషయం గుర్తు చేయాలి. ప్రభుత్వాలే ఈ బాధ్యత తీసుకుంటే తప్ప సమస్యకు పరిష్కారం దక్కదు. ఈ క్రమంలో ఐటి ఉద్యోగాలు కూడా ఎండమావిలా తయారయ్యాయి. ఎప్పుడు ఊడుతుందో తెలియని ఉద్యోగంతో కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదం ఏర్పడు తున్నాయి. ఉద్యోగాల తొలగింపులపై కంపెనీలు వ్యవహరిస్తున్న నిర్లక్ష్య వైఖరి కారణంగా వేలాది కుటుంబాల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. వరుసగా ఉద్యోగాలు తొలగిస్తూ పోతున్నారు. ఉద్యోగాలను ఆఫర్ చేసి..తీరా ట్రైనింగ్ పూర్తయ్యాక సగం జీతాలే ఇస్తామంటున్న కంపెనీల నిజాయితీ ఏమిటో ఎవరు కూడా ప్రశ్నించడం లేదు. ఈ క్రమంలో ఉద్యోగుల పట్ల సానుభూతితో వ్యవహరించి ..జీతాలు కొంచెం తగ్గించి లేదా బోనస్‌లు లాంటివి ఇవ్వకుండా వారికి ఉద్యోగ భద్రత కల్పించి ఉంటే ఆయా కంపెనీల నిజాయితీ నిలిచేది. కానీ ఉద్యోగాలు తొలగిస్తే ఆ కుటుంబాలు ఏమయిపోతాయన్న కనీస ఆలోచన లేకుండా... సామాజిక బాధ్యతను కంపెనీలు విస్మరిస్తున్నాయి. ఉద్యోగులను తొలగిస్తూ ఐటి సంస్థలు వరుసగా తీసుకుంటున్న నిర్ణయాలు ఆందోళన కలిగిస్తున్నాయి. సమాజంలో తీవ్ర అశాంతికి కారణమవుతుందన్న బాధను పట్టించుకోవడం లేదు. సమాజంలో అభద్రతా భావం ఏర్పడుతోంది. ఆయా రాష్ట్రాల్లో ప్రభుత్వాలు నిమమకు నీరెత్తినట్లుగా ఉంటున్నాయి. కేంద్ర కార్మిక శాఖ అసలు ఉందోలేదో అన్నది కూడా తెలియడం లేదు. ప్రభుత్వాలు కూడా వీటిని పట్టించుకోకపోవడంతో కంపెనీలు ఉద్యోగలును తొలగించుకునే క్రమంలో పదెద్గా లెక్క చేయడం లేదు. ఇకపోతే ప్రపంచ వా÷-యప్తంగా రెసిషన్ ఆరణంగా ఉద్యోగాలు కోల్పోతున్న వారిలో అధిక సంఖ్యాకులు భారతీయులే నన్న విషయం మరింత కలవరాన్ని కలిగిస్తోంది. అయినా మనదేశంలో పాలకులకు కూడా ఏమీ పట్టడం లేదు. వారిని ఎలా ఆదుకోవాలో అన్న ఆలోచన చేయడం లేదు. ఓ సంస్థ విడుదల చేసిన గణాంకాల ప్రకారం ఓ రెండు లక్షల మందిని ఉద్యోగాల నుంచి తొలగిం చాయి. గత ఏడాది మొదలయిన తొలగింపు ప్రక్రియ 2023లో కూడా కొనసాగుతోంది. జనవరి నెలలో రోజుకు సగటున 3 వేల మంది ఉద్యోగాలు కోల్పోయారని అంచనా! ఇలా 166 ఐటి కంపెనీలు 65 వేల మందిని ఉద్యోగాల నుండి తొలగించాయి. అనేక చిన్నాచితక కంపెనీలతో పాటు అమెజాన్, గూగుల్, ఫేస్‌బుక్, ట్విట్టర్, మైక్రోసాఫ్ట్ వంటి దిగ్గజ ఐటి సంస్థలు కూడా ఉద్యోగులను సాగనంపే పక్రియలో పోటీ పడుతున్న తీరు ఆందోళన కలిగిస్తోంది. గత ఏడాది కాలంలో భారతదేశంలో ఉద్యోగాలు పోగొట్టుకున్న టెకీల సంఖ్య 22 వేల దాకా ఉంటుందని అంచనా. ప్రపంచ వ్యాప్తంగా వివిధ కంపెనీలు తొలగించిన వారిలో 40 శాతం మంది భారతీయులే అని వివిధ సంస్థలు తేల్చి చెబుతున్నాయి. రానున్న రోజుల్లో కోల్పోయే ఉద్యోగాల్లోనూ భారతీయులే అధికంగా ఉంటారని కూడా ఆ సంస్థలు పేర్కొంటున్నాయి. అదే జరిగితే పరిస్థితి మరింత తీవ్రమవుతుంది. ఇప్పటికే అమెరికాలో ఉద్యోగాలు పోగొట్టుకున్న భారతీయ యువత పరిస్థితి గందర గోళంగా మారింది. దీనికితోడు హెచ్1బి వీసాల నిబంధనలు వారి పరిస్థితిని మరింత అయోమయానికి గురిచేస్తున్నా యి. 60రోజుల్లో వేరే ఉద్యోగం చూసుకోవాలని లేనిపక్షంలో స్వదేశా నికి వెళ్లిపో వాలని ఈ నిబంధన పేర్కొంటోంది. దీంతో వేలాదిమంది భారతీయ యువతీయువకులు దేశం కానీ దేశంలో ఉద్యోగాల వేటలో మునిగిపోయారు. ఇప్పుడిది సమాజంలో అశాంతికి కారణం కానుంది. ఉన్నపళంగా ఉద్యోగాలను తొలగిస్తే ఎలా అన్న రీతిలోఆలోచించడం లేదు. కొన్ని సంస్థలు ఎటువంటి ముందస్తు నోటీసులు లేకుండానే లేఆఫ్ కాగితాన్ని చేతుల్లో పెడుతున్నాయి. వర్క్ ఫ్రం హోమ్‌లో భాగంగా ఇళ్ల దగ్గర పనిచేస్తున్న సిబ్బందిని సమావేశం పేరుతో ఆఫీసుకు పిలిచిన అమెజాన్ కంపెనీ తొలగింపు లేఖలను చేతుల్లో పెడుతోంది.

సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు ఒక కథను ప్రచురిస్తున్నాం. ముఖ్యంగా బాలల కథలకే ప్రాధాన్యత ఇస్తున్నవిషయాన్ని గమనించి ఉంటారు. ఇందులో ప్రచురించిన కథలలో, ఎంపిక చేసిన వాటిని "యూ ట్యూబ్ " లో కూడా పెట్టగలము. కథకులు ఈ విషయాన్ని గమనించి, సంభాషణలు చిన్నవిగా, వర్ణన తక్కువగా, సూటిగా విషయాన్ని చెప్పే కథలను పంపండి. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.com కు పంపవచ్చు....

-ఎడిటర్

సాంప్రదాయ కళకు ఆధునిక సొగసు..

ఒకప్పుడు కూలి పనులు చేసి కడుపు నింపుకునే వెంకట్ రమణ్ సింగ్ శ్యామ్ ప్రస్తుతం అంతర్జాతీయ వేదికలపై తన చిత్రకళను ప్రదర్శిస్తున్నారు. లాస్ ఏంజిల్స్ కంట్రీ మ్యూజియం ఆఫ్ ఆర్ట్, ఒట్టావాలోని నేషనల్ గ్యాలరీ, క్వీన్స్‌లాండ్ ఆర్ట్ గ్యాలరీలో ఆధునిక గోండు కళను చిత్రిస్తున్నారు. భోపాల్‌లోని రమణ్ సింగ్ స్టూడియోలోకి ప్రవేశించినప్పుడు అద్భుతమైన చిత్రాలు స్వాగతం పలుకుతాయి. 52 ఏళ్ల రమణ్ సింగ్ గది మధ్యలో కూర్చొన కాన్వాస్‌పై కుంచెతో కళారూపంలో సందేశాత్మక కథలను సృష్టిస్తూ కనిపిస్తారు. 36 ఏళ్ల క్రితం భోపాల్‌లో చిత్రలేఖనం ప్రారంభించిన రమణ్ తూర్పు మధ్యప్రదేశ్, సిజోరాలోని గోండ్వానాలో పుట్టి పెరిగాడు. తమ సాంప్రదాయ గోండు కళను ఇంటి మట్టి గోడలపైనే చిత్రించేవారు. ఆయన పెదనాన్న, గోండు కళ మార్గదర్శకుడు జంగర్ సింగ్ శ్యామ్ రమణ్ ప్రతిభను గుర్తించి, తనతో భోపాల్ తీసుకెళ్లారు. 16 ఏళ్ల వయసులో భోపాల్‌లో రమణ్ జీవితం ప్రారంభమైంది. మూడేళ్లలో పెదనాన్న మార్గదర్శకత్వంలో నైపుణ్యం సాధించిన రమణ్ కళాప్రపంచంలో గుర్తింపు తెచ్చుకోవాలని భావించి ఢిల్లీ వెళ్లారు. నగరంలో మనుగడ సాగించే ప్రయత్నంలో ఆయన కళ వెనుకబడి పోయింది. పొట్ట నింపుకోవడానికి కూలి పని, వంటపని, రిక్షా డ్రైవర్, ఇళ్లకు పెయింటింగ్ వేయడం వంటి ఎన్నో పనులు చేశారు. సినిమా పోస్టర్లు, హోర్డింగులు వేశారు. 1993లో సెరిబ్రల్ మలేరియా బారిన పడడంతో తిరిగి భోపాల్ వచ్చారు. అక్కడే సైన్‌బోర్డు పెయింటర్‌గా పనిచేశారు. అలా ఎనిమిదేళ్లు గడిచాయి. అయినా చిత్రకళలో ఏదో సాధించాలన్న తపన తగ్గలేదు. 2001లో పెదనాన్న మరణం తర్వాత ఆయన వారసత్వాన్ని కొనసాగించాలని నిర్ణయించుకున్నారు. కానీ కొందరు కొత్త కళాకారుడైన రమణ్ చిత్రాలను గ్యాలరీల్లో ప్రదర్శించడానికి అనుమతించలేదు.

తనకంటూ సముచిత స్థానాన్ని ఏర్పరచుకోవడానికి ప్రయత్నించే క్రమంలో పది సంవత్సరాల తన పరిశోధన, ఆలోచనలను 'ఫైండింగ్ మై వే' అనే పుస్తకంగా రాసి 2016లో విడుదల చేశారు. పుస్తకం విజయవంతమైంది. 'మీరు మీ సొంత గుర్తింపును ఏర్పరచుకోండి' అని చెప్పిన పెద నాన్న మాటలను అనుసరించి, పాత అభ్యాసాలను కొత్త వాటితో ముడిపెట్టి సరికొత్త ఉత్సాహంతో గోండు కళకు తిరిగి వచ్చారు.

'విదేశాల్లో మ్యూజియంలను సందర్శించినప్పుడు పికాసో వంటి ప్రసిద్ధ చిత్రకారులు కళాకృతులను ఎలా చిత్రించారో చూశాను. నేను నా కళను చిత్రకారుడి దృష్టితో చూడను, ప్రజల వైపు నుంచి చూస్తాను. సంప్రదాయ గోండు స్ఫూర్తితో చిత్రాల మూలాలను అలాగే ఉంచుతాను. కానీ కళకు అనుగుణంగా రంగులతో ఆడుకుంటాను. ఫ్లాట్ కలర్‌కు బదులుగా వాష్ టెక్నిక్‌ను అవలంబిస్తాను, మోటిఫ్‌లను మారుస్తాను, లీనియర్ ఆర్ట్‌ను వృత్తాకార డిజైన్లుగా చేస్తాను. నా సొంత గుర్తింపును తెచ్చుకుంటాను" అంటున్నారు రమణ్ సింగ్.

ముంబైలోని ఛత్రపతి శివాజీ మ్యూజియం, చిత్రకళా పరిషత్, బెంగళూరు, భారత్ భవన్, భోపాల్, ఝాన్సీలోని స్టేట్ మ్యూజియం, దేశంలోని ప్రసిద్ధ గ్యాలరీలు, చారిత్రాత్మక ప్రదేశాల్లో రమణ్ చిత్రాలు ప్రదర్శింపబడ్డాయి.

స్వదేశం నుంచి ఆయన కళ విదేశీ తీరాలకూ చేరుకొని లాస్ ఏంజెల్స్ కంట్రీ మ్యూజియం ఆఫ్ ఆర్ట్, ఒట్టావా నేషనల్ గ్యాలరీ, క్వీన్స్‌లాండ్ ఆర్ట్ గ్యాలరీలో ప్రదర్శింప బడుతున్నాయి. రమణ్ 2002లో మధ్యప్రదేశ్ రాష్ట్ర పురస్కారం, 2007లో స్కాట్లాండ్‌లోని ఇన్వర్నెస్ ఫిల్మ్ ఫెస్టివల్ నుంచి టాలెస్ట్ స్టోరీ కాంపిటీషన్ ట్రోఫీ వంటి ప్రతిష్టాత్మక అవార్డులను అందుకున్నారు. రమణ్ సింగ్ శ్యామ్ ప్రజలను కదిలించే కళను సృష్టించారు. 'కళ మాధ్యమం ద్వారా ప్రకృతి ఎదుర్కొంటున్న సమస్యలను తెలియజేస్తూ, నా కళ పరిష్కారాల వైపు పనిచేసేలా ప్రజలను ప్రోత్సహించాలని నేను కోరుకుంటున్నాను" అంటారు రమణ్. ఆయన కళా రూపాల్లోనూ ఇది స్పష్టంగా కనిపిస్తుంది. సందేశంతో కూడిన రంగులు, ప్రజలకు, ప్రకృతికి గల సంబంధం, ప్రకృతి ప్రేమ, మానవ నాగరికత, మహమ్మారి సమయంలో ప్రజలు పంజరంలో పక్షుల్లా బంధించబడిన తీరు, కోవిడ్ వ్యాప్తి.. ఇంకా ఎన్నో ఇతర అంశాలు ఆయన కళారూపాల్లో సుస్పష్టమౌతాయి.

ఈ యోగాసనాలు ఎత్తు పెరగడానికి సహాయపడతాయి

పొడవాటి వ్యక్తులు సాధారణంగా అత్యంత ఆకర్షణీయంగా పరిగణించబడతారు. మీ ఎత్తు మీ జన్యు అలంకరణ మరియు వ్యాయామం, పోషకాహారం మరియు పర్యావరణ పరిస్థితులు వంటి ఇతర కారకాల ద్వారా నిర్ణయించబడుతుంది.ఇది యుక్తవయస్సులో వేగంగా పెరుగుతుంది మరియు సాధారణంగా యుక్తవయస్సు తర్వాత పొడవు పెరగడం ఆగిపోతుంది. యుక్తవయస్సు తర్వాత మీ ఎత్తు క్షీణిస్తూ ఉంటే, మీరు మీ ఎత్తును పెంచుకోవడానికి ప్రయత్నిస్తున్నట్ల యితే యోగా మీకు సహాయపడుతుంది.కొన్ని యోగా భంగిమలను అభ్యసించడం వల్ల మీ శరీరం సాగుతుంది మరియు మీ ఎత్తును పెం చడంలో మీకు సహాయపడుతుంది. ఈ భంగిమలు వెన్నెముక నాడిని నిఠారుగా మరియు క్రమాన్ని మార్చడానికి సహాయపడతాయి. కాబట్టి, మీ ఎత్తును పెంచడంలో మీకు సహాయపడే భంగిమలు ఇక్కడ ఉన్నాయి. పెరగడానికి, జీర్ణశక్తిని మెరుగుపరచడానికి, తలనొప్పిని తగ్గించడానికి, స్థూలకాయాన్ని తగ్గించడానికి, నిద్రలేమిని తగ్గించడానికి మరియు అధిక రక్తపోటును తగ్గించడానికి మీకు సహాయపడుతుంది. **ఇది ఎలా చెయ్యాలి..** మీ

కాళ్లను ముందుకు చాచి నిటారుగా కూర్చోండి. కాలి వేళ్లు పైకి ఉండేలా నేలపై మడమలను ఉంచండి. ఊపిరి పీల్చుకోండి, మీ చేతులను పైకి లేపండి, మీ శరీరాన్ని తగ్గించండి, ఊపిరి పీల్చుకోండి, మీ చేతులను ముందుకు తీసుకురండి మరియు మీ బొటనవేళ్లను పట్టుకోండి. మోకాలు నేలపై చదునుగా ఉండాలి. కాలి వేళ్లను పట్టుకున్న తర్వాత, మోచేతులను కొద్దిగా వంచి, మోకాళ్లను నేలపైకి తీసుకురావాలి. తలను మోకాళ్ల పైన ఉంచండి.

అసమాన కలం యోధుడు

షహీద్ షోయబుల్లా ఖాన్

ఆగస్టు 22.. షోయబ్ ఉల్లాఖాన్ వర్ధంతి...

పెన్నును గన్నుగా మార్చి, అక్షరాలను బుల్లెట్లుగా ప్రయో గించి, నాటి నిరంకుశ నిజాం పాలనకు వ్యతిరేకంగా రాజీలేని రచనలతో నిజాం ప్రభుత్వానికి నిద్దుర పట్టనీయకుండా వణికిం చిన షోయబ్ ఉల్లా ఖాన్ అక్షర వీరుడు. ప్రజల కోసం కలం పట్టి ప్రాణాలను తృణ ప్రాయంగా వదలిన ధీరుడు. పాత్రికేయ వృత్తికే వన్నె తెచ్చిన నిజాయితీ పరుడు. తన రచనలతో తెలంగాణ పాత్రికేయ చరిత్రలో సుస్థిర స్థానం పొందిన కలం యోధుడు. లక్ష్య సాధనలో ప్రాణ త్యాగం చేసిన అమరుడు. నిఖార్సైన వాడి వేడితో కూడిన తన రచనల ద్వారా నిజాం ప్రభుత్వ విధానాలను, రజాకార్ల దుశ్చర్యలను ఎండగట్టిన నిబద్ధత కలిగిన పాత్రికేయుడు. తన స్వేచ్ఛా రచన జీవితానికి చరమగీతం పాడుతుందని తెలిసినా వెనుకంజ వేయని మేరు నగ ధీరుడు. అపూర్వ త్యాగ ధనుడు.

షోయబ్ ఉల్లాఖాన్ 1920, అక్టోబరు 17 న ఖమ్మం జిల్లా సుబ్రవేడులో జన్మించాడు. తండ్రి హబీబుల్లా ఖాన్. తల్లి లాయహున్నీసా బేగం. వారి కుటుంబం ఉత్తర ప్రదేశ్ నుంచి నిజాం ప్రాంతానికి వలస వచ్చి ఇక్కడ స్థిరపడింది. షోయబ్ ఉస్మానియా విశ్వ విద్యాలయం నుండి బిఎ, జర్నలిజం డిగ్రీ పూర్తి చేశాడు. బొంబాయిలో ఇంటర్మీడియట్ గ్రేడ్ డ్రాయింగ్ పరీక్ష కూడా ఉత్తీర్ణుడైనాడు. తన కుమారునిలో గాంధీ మహాత్ముని పోలికలున్నాయని భావించి హబీబుల్లాఖాన్... 'షోయబుల్లా గాంధీ' అని ముద్దుగా పిలుచుకునే వాడు. గాంధీ లాగానే షోయబ్ కూడా తాను నమ్మిన మార్గంలో ప్రయాణించడంలో నిబద్ధతను, మొండి తనాన్ని ప్రదర్శించాడు.

తెలంగాణ అగ్నిగోళంలా మండుతున్న కాలమది. నిరంకుశ పాలన, దోపిడీ, దౌర్జన్యాలు సాగదంటూ సామా న్యుడు సమరం సాగిస్తున్న సమయమది. అది పత్రికలపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతున్న కాలం. ప్రభుత్వానికి వ్యతిరేకంగా వార్తా ప్రచురణ చేయడానికి సాహసించని గడ్డుకాలం.

ఉస్మానియా యూనివర్సిటీలో గ్రాడ్యుయేషన్ పూర్తిచేసి,ప్రజాస్వామ్య కాంక్షతో దుర్మార్గ పాలనను ఎదురించే చైతన్యంతో క్యాంపస్ నుండి షోయబుల్లా ఖాన్ బయట కొచ్చాడు. సమ సమాజం కోసం, అణగారిన అమాయక ప్రజల కోసం ఏదో చేయాలన్న తపన బలంగా ఉన్న షోయబ్ జాతీయోద్యమ స్ఫూర్తితో జర్నలిజాన్ని వృత్తిగా ఎంచుకున్నాడు. చిత్తశుద్ధి, అంకిత భావం, నిబద్ధత కలిగిన జర్నలిస్ట్ గా జీవితం ప్రారంభించాడు. మొదట షోయబ్ 'తేజ్ 'అనే ఉర్దూ పత్రికలో ఉప సంపాద కుడిగా చేరాడు. నిరంకుశ నిజాం ప్రభుత్వం, ఆయన తాబేదార్లయిన రజాకార్ల దౌర్జన్యాలు, అరాచ కాలను తీవ్ర స్థాయిలో విమర్శిస్తూ వార్తలనే అస్త్రాలను సంధించాడు.

ప్రజా సమస్యలపై పాలకులను నిలదీస్తూ ప్రజల్లో చైతన్యం తెచ్చే ప్రయత్నం చేశాడు. చివరకు 'తేజ్' పత్రికను నిషేధించారు. కణకణ మండుతున్న నిప్పుకణికల్లాంటి షోయబుల్లాఖాన్ అక్షరాలకు ప్రచురణ అవకాశం అప్పటికే ముందుముల నర్సింగ రావు నిర్వహణ లోని రయ్యత్ పత్రిక కల్పించింది. ఆయన స్వతంత్ర భావ ప్రకటనలకు ఆ పత్రిక వేదిక అయింది. కొంత కాలానికి నిజాం ప్రభుత్వం 'రయ్యత్' పత్రికను మూసి వేయించింది. నిజాం దౌర్జన్యాన్ని ఎదిరించ డానికి సొంత పత్రిక ఉంటేనే మంచిదను కున్నాడు షోయబుల్లా ఖాన్. మాజీ ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణా రావు సహాయంతో భార్య, తల్లి నగలను అమ్మి ఇమ్రోజ్ ను స్థాపించాడు. 1947 నవంబర్ 17న మొదటి సంచిక వెలువడింది.

బూర్గుల రామకృష్ణారావు ఇంట్లో ఇమ్రోజ్ ఆఫీస్ ఉండేది. ఉర్దూలో ఇమ్రోజ్ అంటే ఈ రోజు. పాలక వర్గాల దౌర్జన్యాలను, దోపిడీని చీల్చి చెండాడాడు. 'ఇమ్రోజ్' దిన పత్రిక తొలి సంచిక 1947 నవంబరు 17 వ తేదీన వెలువ డింది. నిజాం సంస్థానాన్ని ఇండియన్ యూనియన్ లో విలీనం చేయాల్సిందేనని ఖరాఖండిగా చెబుతూ సంపాదకీయాలు రాశాడు. విశాల దేశ ప్రయోజనాల దృష్ట్యా విలీనం తప్పనిసరి అని పేర్కొన్నాడు. పదునైన విమర్శనాస్త్రాలు సంధించాడు. ఎక్కడ ఏ మూలన నిజాం ఏలుబడిలో ఆగడాలు చెలరేగుతున్నా, ఎక్కడ ఆర్మీ క్యాంప్స్ ఉన్నా వాటి గురించి నిర్భయంగా రాసేవాడు. హైదరాబాద్ ఇండియాలో విలీనం కావాల్సిందేనని తన రాతలతో స్పష్టం చేసేవాడు. నిజాంకు వ్యతిరేకంగా ఉన్న ముస్లిం విద్యావంతుల అభిప్రాయాలను ప్రచురించేవాడు. నిజాం మొండి తనానికి, రజాకార్ల ఉన్మాదానికి ఎక్కువ బలవుతోంది పేద ముస్లిం కుటుంబాలు, యువకులేనని ఎన్నో సార్లు ఆవేదన చెందాడు. రచనల ద్వారా బహిర్గతం చేశాడు. కమ్యూనిస్టులు, ఆర్యసమాజ్ వారు, విద్యార్థులు, యూత్ లీగ్ ఎవరు పోరాటాలు చేసినా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం వార్తలన్నీ ప్రముఖంగా ప్రచురించాడు. హైదరాబాద్ ఇండియాలో విలీనం కావడమనేది షోయబుల్లా ఖాన్ కల. లక్ష్యం. దాని కోసం ఆత్మార్పణ కైనా సిద్ధ పడ్డాడు. నడి రోడ్డు మీద ప్రాణాలను బలి పెట్టాడు. రజాకార్ల నాయకుడు ఖాసీం రజ్వీ 1948 ఆగష్టు 19 సభలో షోయబ్ చేతులు నరికి వేస్తామని బహిరంగం గానే హెచ్చరించాడు.

1948 అగష్టు 21న.. కాచిగూడ లోని రైల్వే స్టేషన్ రోడ్ లో ఇమ్రోజ్ ఆఫీసులో పని పూర్తి చేసుకుని అర్ధ రాత్రి బావమరిది ఇస్మాయిల్ ఖాన్ తో కలిసి ఇంటికి బయలు దేరిన షోయబుల్లాను ఒక్కసారిగా పదిమంది దుండగులు చుట్టుముట్టి ఆయన వార్తలు రాసే కుడి అర చేతిని ముష్కరులు నిర్దాక్షిణ్యంగా నరికి వేశారు. అడ్డుకో బోయిన ఇస్మాయిల్ నూ తీవ్రంగా గాయ పరిచి గానీ వదల్లేదు. నెత్తిటి మడుగులో కొట్టుమిట్టాడిన షోయబుల్లాను ఉస్మానియా ఆసుపత్రికి తరలించగా 1948 ఆగస్టు 22 న తెల్లవారు జామున షోయబ్ తుది శ్వాస విడిచాడు. నిజాం సర్కార్ షోయబ్ అంతిమ యాత్రను నిషేధించింది. అంతిమ యాత్ర పోలీసు బందూకుల మధ్య జరిగింది. గోషామహల్ మాలకుంట శ్మశాన వాటికలో ఆయన ఖననం జరిగింది.

రామ కిష్టయ్య సంగన భట్ల..
9440595494

"వ్యవసాయ సంబంధిత పర్వం ఏరువాక"

భిన్న సంస్కృతులు,సంప్రదా యాలు, భాషలు, ధర్మాలు, ప్రజలకు కేంద్రస్థానమై, అఖండ మరియు అవిభాజ్యమైన సంస్కృతికి మూలాధారమైన భారతావని, ప్రాచీన కాలం నుండి, వ్యవసాయ ప్రధాన దేశం కావడం గ్రామీణులలో, అధిక సంఖ్యాకులు రైతులే కావడం,ఎద్దు మరియు నాగళ్ళతో విడదీయరాని బంధం, అనుబంధం ఏర్పరుచు కోవడాలు మనదేశానికి ప్రత్యేకం. కొన్ని పంచాంగాలలో, జ్యేష్ఠ పూర్ణిమకు వృషభ పూజా, హల ప్రవాహ: మున్నగు పేర్లు పేర్కొన బడుతు న్నాయి. ఎద్దులను పూజించడం, నాగలి సాగించడం, ఆనాటి విధి కృత్యాలని చెప్పబడుతున్నాయి. సురవరం ప్రతాపరెడ్డి పేర్కొన్న ప్రకారం "ఆంధ్ర దీపికా నిఘంటు వు"ను బట్టి "ఏరు" అనగా "సర్వ అవయవములు గల నాగలికి, ఎడ్లను పూనినది" అని అర్థం."ఏరు వాక" అంటే "ఎద్దులను కట్టి దున్నుటకు సిద్ధపరచిన నాగలి" అని అని శబ్ద రత్నాకర నిఘంటువు స్పష్టం చేస్తున్నది. "ఏరువాక" అంటే దున్నుటకు ఆరంభం అని అర్థం. అనగా దుక్కి యొక్క ప్రారంభం. ఏరువాక వర్షరుతువు ఆరంభ దశలో రైతులు ఆచరించే పండు గగా భావించ బడుతున్నది.

ప్రజా మంటలు
రచయితలకు మనవి
సామాజిక, రాజకీయ అంశాలపై విశ్లేషణాత్మక రచనలు ఆహ్వానిస్తున్నాం. జయంతి, వర్ధంతి ల రచనలకు పంపకండి. సామాజిక దృక్పథంతో, శాస్త్రీయ, తార్కిక దృష్టితో రాసిన రచనలకు ప్రాధాన్యత. మీ రచనలను వర్డ్ యూనీకోడ్, పేజ్ మేకర్ అను 7.0 ఫైల్‌లలో 350 నుండి 400 లపదాలకు మించకుండా ఈమైల్ :
prajamantalu@gmail.com కు పంపండి.
ఎడిటర్.

జనగామ జిల్లా కొడకండ్ల మండలం మొండ్రాయి గ్రామంలో ఉన్న జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ప్రభుత్వ కోడిగుడ్లకు దొంగలు పడ్డారని ప్రజావాణి లో అడిషనల్ కలెక్టర్, డిఇఒ లకు వినతిపత్రం అందించిన ఎన్.ఎస్.యు.ఐ. జనగామ జిల్లా అధ్యక్షులు చిలువేరు అభి గౌడ్.

జగిత్యాల - పెద్దపల్లి కి బస్సులు ప్రయాణికుల సౌకర్యార్థం రేపే ప్రారంభం - జగిత్యాల డిపో మేనేజర్ వెంకట నర్సప్ప వెల్లడి

జగిత్యాల ఆగస్ట్ 21 (ప్రజామంటలు)

జగిత్యాల – పెద్దపల్లి జిల్లాల మధ్య ఆర్టీసీ బస్సులను నడుపుతున్నట్లు అట్టి సేవలను ప్రయాణికులు వినియోగించుకోవాలని జగిత్యాల ఆర్టీసీ డిపో మేనేజర్ వెంకట నర్సప్ప తెలిపారు.

జగిత్యాల, పెద్దపల్లి జిల్లాల మధ్య ప్రయాణికుల సౌకర్యార్థం బస్సులను ఈనెల 23 న ప్రారంభిస్తున్నామని సోమవారం ప్రకటనలో డిఎం తెలిపారు. బుధవారం నుండి జగిత్యాల, పెద్దపల్లి రూటులో పల్లె వెలుగు బస్సులు ఉదయం 9:00 నుండి రాత్రి వరకు బస్సులు ప్రయాణికులకు అందుబాటులో ఉంటాయని, వీటిలో అన్ని రకాల రాయితీ పాసులు చెల్లుబాటు అవుతాయాని వివరించారు. అలాగే టి9-30, టి9-60 టిక్కెట్లు కూడా వర్తిస్తాయని, ప్రజలు బస్సుల్లో ప్రయాణించి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిఎం వెంకట నర్సప్ప కోరారు.

కోరుట్ల నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థిగా డా. కల్వకుంట్ల సంజయ్

కోరుట్ల ఆగస్ట్ 21 (ప్రజామంటలు)

కోరుట్ల నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా కల్వకుంట్ల సంజయ్ కుమార్ ను ఈ రోజు ప్రకటించిన జాబితాలో సంజయ్ పేరును ప్రకటించారు. ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ... తనపై నమ్మకం ఉంచి తనను ఎమ్మెల్యే అభ్యర్థి గా ప్రకటించి నందుకు ముఖ్య మంత్రి కెసిఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు. బీఆర్ఎస్ శ్రేణులు టపాసులు పేల్చి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

హైదరాబాదులో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ను వారి నివాసంలో కలిసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కేసిఆర్ సోమవారం ఎమ్మెల్యే అభ్యర్థులను ప్రకటించగా మర్యాదపూర్వకంగా ఎమ్మెల్సీ నీ కలిసి ధన్యవాదాలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్.

ఉద్యోగ కల్పన కాంగ్రెస్ పార్టీ ప్రథమ లక్ష్యం - టీపీసీసీ మెంబర్ డా. కోట నీలిమ

సికింద్రాబాద్ ఆగస్ట్ 21 (ప్రజామంటలు)

ఉద్యోగ కల్పనే కాంగ్రెస్ పార్టీ ప్రథమ లక్ష్యంగా ఉంటుందని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోట నీలిమ అన్నారు. కెసిఆర్ సర్కార్ నిరుద్యోగ జీవితాలతో చెలగాటమాడుతుందని అన్నారు. సనత్ నగర్ నియోజకవర్గంలోని బన్సీలాల్ పేట డివిజన్లో రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆదివారం రాజీవ్ గాంధీ సనత్ నగర్ జాబ్ భరోసా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యువత లైవ్ మ్యూజిక్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమం కు ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ కోట నీలిమా మాట్లాడుతూ.. తెలంగాణ సాధనలో యువకులు, విద్యార్థులు, నిరుద్యోగులు కీలకపాత్ర పోషించారని అన్నారు. కానీ కెసిఆర్ సర్కార్ విద్యార్థులను నిరుద్యోగులను పూర్తిగా విస్మరించిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన అనంతరం ఉద్యోగ కల్పన ఖాళీల భర్తీనే తమ ప్రథమ ఎజెండాగా ఉంటుందని భరోసా ఇచ్చారు. సనత్ నగర్ నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతీ యువకులు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే రాజీవ్ గాంధీ సనత్ నగర్ జాబ్ భరోసా కార్యక్రమంలో నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. వారికి కాంగ్రెస్ పార్టీ తరపున ఉద్యోగ కల్పనకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన లైవ్ మ్యూజిక్ యువతను ఆకట్టుకుంది.

సాంప్రదాయరీతిలో శ్రావణ సోమవారం వేడుకలుభక్తులతో కిటకిటలాడిన ఆలయాలు

ధర్మపురి ఆగస్ట్ 21 (ప్రజామంటలు)

దక్షిణ కాశీగా, హరిహర క్షేత్రంలో తెలుగునేలపై పేరెన్నికని, గంభీర గౌతమీ తీరాన వెలసి సనాతన సాంప్రదాయాలకు నిలయమై, పలు దేవాలయాల సముదాయంతో విరాజిల్లుతున్న ధర్మపురిలో శ్రావణ మాస సోమవార వేడుకలు సాంప్రదాయ రీతిలో ఘనంగా జరిగాయి. హిందువులకు పరమ పవిత్రంగా భావించబడే శ్రావణంలో క్షేత్రంలో నెలరోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలు జరుగ నుండగా, సోమవారం పవిత్ర దినంగా భావించ బడుతుంది. "పరమ పవిత్రం... శ్రావణ సోమవారం". శ్రావణమాసం హిందువులకు పరమ పవిత్ర మైనది కాగా, శ్రావణ సోమవారం విశిష్టమైనది. లోకేశ్వరుడు అభయంకరుడైన కని శ్రావణ మాసం అందునా ప్రత్యేకించి, సోమవారం మహన్యాస పూర్వక రుద్రాభిషేకంతో పూజిస్తే శివసాయుజ్యం పొందగలని పురాణాలు విశదీకరిస్తున్నాయి. న్యాసము అనగా ఐక్యము చేసుకోవడం. పూజకు పూర్వం రుద్రుడిని, లింగంలో నిలుపుకుని, తాను రుద్రుడై, ఆ రుద్రుడిని అభిషేకించాలి. అందులకై మహన్యాసపూర్వక రుద్రాభిషేకంతో, కనీసం శ్రావణ సోమ వారమైన శివుని పూజించి, నిరాహారం, ఉప వాసం లేక ఏకభుక్తం చేయాలి. ద్వాదశ మాసాల్లో శ్రావణం, అందునా సోమవారం అత్యంత శ్రేష్ఠమైన దినం. ఈ నేపథ్యంలో శ్రావణ తొలి సోమవారం క్షేత్రం భక్తజనంతో కిటకిటలాడింది. శివకేశవులు నిలయమైన ధర్మపురి క్షేత్రానికి పర్వదిన సందర్భంగా సుదూర ప్రాంతాలనుండి, ఉదయా త్పూర్వం నుండే ఏతెంచిన భక్తులతో పాటు, స్థానిక సాంప్రదాయాచరణ పరులు భారీ వర్షాలను లెక్క చేయక, గోదావరిలో మంగళ స్నానాలు ఆచరించి, వివిధ దేవాలయాలలో దైవ దర్శనాలు చేసుకున్నారు. శ్రావణ సోమవారం సందర్భంగా, క్షేత్రంలోని శ్రీరామ లింగేశ్వర, అక్కపెల్లి రాజేశ్వర ఆలయాలలో, మార్కండేయ మందిరంలో, వాడవాడలలో గల శివ పంచాయతనాల యందు మహన్యాస పూర్వక రుద్రాభిషేకం, సకృతావర్తన రుద్రాభిషే ప్రత్యేక పూజలు, సహస్ర నామ పారాయణాది కార్యక్రమాలను సాంప్రదాయ వేదోక్తరీతిలో కన్నుల పండువగా, భక్తి ప్రపత్తులతో నిర్వహించారు. శ్రీయోగానంద, ఉగ్ర లక్ష్మీ నారసింహ, శ్రీవేంకటేశ్వర, ఆంజనేయ, యమ ధర్మరాజు, వేణుగోపాల, శ్రీరామ, దత్తాత్రేయ, శ్రీసాయి బాలాజీ, గౌతమేశ్వర ఆలయాలలో అర్చకులు ప్రత్యేక అర్చనలు గావించారు. దేవస్థాన అంతర్గత శ్రీరామలింగేశ్వర ఆలయంలో, దేవస్థానం ఈఓ శ్రీనివాస్, సూపరిం టెండెంట్ కిరణ్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో, పునరుద్దరణ కమిటీ సహకారంతో, సిబ్బంది పర్యవేక్షణలో, వేద పండితులు ముత్యాల శర్మ, పాలెపు ప్రవీణ్ శర్మ, ఆలయాల అర్చకులు దేవళ్ళ విశ్వనాథ శర్మ, శ్రావణ శాశ్వత నిధి ప్రత్యేక పూజాదులు నిర్వహించారు. శ్రీ అక్కపెల్లి రాజేశ్వ రాలయంలో అర్చకులు బూస ప్రవీణ్, జన మంచి శ్రీనివాస్, వేదవిదులు రుద్రాభిషేకాలు, శాశ్వతనిధి పూజలు జరిపారు.

వైభవంగా నాగ పంచమి వేడుకలు

ధర్మపురి ఆగస్ట్ 21 (ప్రజామంటలు)

ధర్మపురి క్షేత్రంలో శ్రావణ శుద్ధ పంచమి (నాగుల పంచమి) పర్వ దినాన్ని పురస్కరించు కుని వేడుకలను సోమ వారం ఘనంగా నిర్వహించారు. క్షేత్ర పరంపరానుగత ఆచరణలో భాగంగా వివిధ ప్రదేశాలలో నాగదేవతలను, ఇష్ట కామ్య సాఫల్యానికై పూజించారు. శ్రీలక్ష్మీ నరసింహ స్వామి దేవస్థాన అనుబంధమైన శ్రీరామలింగేశ్వర ఆలయంలో దేవస్థానం వేద పండితులు ముత్యాల శర్మ, పాలెపు ప్రవీణ్ శర్మ, దేవళ్ల విశ్వనాథ శర్మల ఆచార్యత్వం లో, ప్రతిష్ఠిత నాగదేవతకు, నంది విగ్రహ సమీపస్థ నాగ దేవతకు ఆవుపాలతో అభిషేకించి, సర్పసూక్త యుక్త నాగదేవతా శోడషోపచార పూజలు అభిషేక, హారతి, మంత్ర పుష్పాలు సాంప్రదాయక కార్యక్రమాలను నిర్వహించారు. పట్టణంలోని నంది విగ్రహ కూడలి వద్ద ప్రతిష్ఠిత మైన, 1979లో ధర్మపురి దానకర్ణులు కొరిడె సదాశివ శర్మ దంపతులచే పునరుద్ధరింప బడిన నాగేశ్వరాలయంలో వేదవిదులు ప్రత్యేక పూజాదులను నిర్వహించారు. వివిధ వాడలలోగల శివ పంచాయతనాలలో, నిరాహార యుక్తంగా, సాంప్రదాయ పద్ధతిలో నిర్మల మనస్కులైన, నూతన వస్త్ర ధారిణులైన ముత్తయిదువలు అకాల మృత్యు నివారణార్థం, సంతానార్థం మరియు సంతాన క్షేమార్థం భక్తి శ్రద్ధలతో పూజలు జరిపి, ప్రత్యేక ప్రార్థనలు గావించి, చలిమిడి, వడ పప్పు, నువ్వుల పిండి, పండ్లు, పాలు ఆది నైవేద్యాలను సమర్పించు కున్నారు. క్షేత్ర శివారులలోగల అక్కపెల్లి రాజేశ్వర ఆలయ సమీప పుట్టలలో పాలు పోసి, నాగదేవతలకు కైమోడ్పు లిడి ప్రార్థనలు చేశారు. అలాగే క్షేత్ర సమీపస్థ శ్రీ అక్కపెల్లి రాజేశ్వరాలయంలో నాగుల పంచమి వేడుకలలో భాగంగా, దేవస్థానం ఆధ్వర్యంలో అర్చకులు జనమంచి శ్రీనివాస్, బూస ప్రవీణ్ కుమార్ లు ప్రత్యేక పూజలు గావించారు. మహిళలు వాహనాలలో, కాలినడకన వెళ్లి పుట్టలో పాలు పోసుకుని, నాగదేవతకు ప్రార్థనలు జరిపారు.

హుజురాబాద్ నియోజక వర్గం బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పాడి కౌశిక్ రెడ్డి క్రికెటర్ నుండి పాలిటీషియన్ గా

పాడి కౌశిక్ రెడ్డి పుట్టిన తేది: 21-12-1984, విద్యార్హతలు. బి కాం, ఎంబిఏ, తల్లిదండ్రులు పాడి శైలజ – సాయినాథ్ రెడ్డి, భార్య: శాలిని రెడ్డి, కూతురు శ్రీనిక రెడ్డి స్వగ్రామం/నివాసం: వీణవంక (గ్రామం), వీణవంక (మండలం) కరీంనగర్ (జిల్లా) ప్రస్తుత పదవులు: ఎమ్మెల్సీ, తెలంగాణ శాసనమండలి విప్, బీఆర్ఎస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి పాడి కౌశిక్ రెడ్డి పూర్తి గ్రామీణ నేపథ్యం నుండి వచ్చారు. హైదరాబాద్ లో ప్రాథమిక, ఉన్నత విద్యాభ్యాసం చేసారు. తండ్రి సాయినాథ్ రెడ్డి 2001 నుంచి టీఆరెస్ / బీఆర్ఎస్ లో కొనసాగుతున్నారు . సాయినాథ్ రెడ్డి తెలంగాణ ఉద్యమంలో క్రియాశీల భూమిక పోషించారు. నాటి ఉద్యమ నేత కేసీఆర్ బాటలో నడిచారు. 2002 లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో అప్పటి కమలాపూర్ నియోజకవర్గంలో టీ ఆర్ ఎస్ తరుపున పోటీ చేసిన అభ్యర్థుల గెలుపులో సాయినాథ్ రెడ్డి క్రియాశీలక పాత్ర పోషించారు. కౌశిక్ రెడ్డి కి క్రికెట్ అంటే అమితమైన ఆసక్తి. చిన్నతనం నుండే క్రికెట్ పై ఆసక్తి తో క్రికెట్ ఆడేవాడు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో క్రికెట్ ఆడారు. కౌశిక్ రెడ్డి 2009లో అప్పటి సీఎం వై ఎస్ రాజశేఖర్ రెడ్డి పిలుపు మేరకు కాంగ్రెస్ లో చేరారు. కాంగ్రెస్ పార్టీలో యాక్టివ్ గా పనిచేసారు. స్థానిక సమస్యలు, ప్రజాసమస్యలు, వాటి పరిస్కారం, ప్రజలతో సంబంధాలు తదితర అంశాలపై అవగాహన పెంచుకున్నారు. విస్తృతంగా గ్రామాల్లో పర్యటించారు. రైతుల సమస్యలపై అవగాహన పెంచుకున్నారు. యువనేతగా నాయకత్వ లక్షణాలు పెంపొందించుకున్నారు. నిత్యం ప్రజల్లో ఉంటూ... ప్రజలతో మమేకమై పనిచేయడం కౌశిక్ రెడ్డి నైజం. 2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో హుజురాబాద్ లో కాంగ్రెస్ తరుపున పోటీ చేసి ప్రత్యర్థి ఈటల రాజేందర్ కు గట్టి పోటీ ఇచ్చారు. 62 వేల ఓట్లు ఆ ఎన్నికల్లో కౌశిక్ రెడ్డి తెచ్చుకోవడం గమనార్హం. టీఆరెస్ / బీ ఆర్ ఎస్ లో చేరిక కౌశిక్ రెడ్డి కాంగ్రెస్ నుంచి టీఆరెస్ / బీ ఆర్ ఎస్ లో సీఎం కేసీఆర్ సమక్షంలో జులై 21 వ తేదీ 2021న చేరారు. ఇటీవల జరిగిన ఉప ఎన్నికల్లో బీ ఆర్ ఎస్ అభ్యర్థి తరుపున వీణవంక గ్రామంలో నియోజకవర్గ లోనే అత్యధికంగా వెయ్యి ఓట్ల మెజారిటీ తీసుకువచ్చేందుకు కృషి చేసారు. గ్రామగ్రామాన బీ ఆర్ ఎస్ గెలుపు కోసం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గంలో కౌశిక్ రెడ్డి కి మంచి యూత్ ఫాలోయింగ్ ఉంది. అన్ని వర్గాల ప్రజలతో సత్సంబంధాలున్నాయి. ఎమ్మెల్సీ , శాసన మండలి విప్ గా అవకాశం కౌశిక్ రెడ్డి సీఎం కేసీఆర్ ఆశీస్సులతో 2021 డిసెంబర్ 2 న శాసన మండలి లో ఎమ్మెల్సీ గా ఎన్నికయ్యారు. 2023 మార్చి 4 న ప్రభుత్వ విప్ గా సీఎం కేసీఆర్ నియమించారు. 2023 ఏప్రిల్ 19 న హుజురాబాద్ నియోజకవర్గం బీఆరెస్ పార్టీ ఇంచార్జ్ గా పార్టీ అధినేత కెసిఆర్ నియమించారు. ఎమ్మెల్సీ గా బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి నేటి వరకు హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధి కి రూ. 100కోట్ల నిధులు తీసుకువచ్చారు.కౌశిక్ రెడ్డి ఎమ్మెల్సీ గా బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ సి ఎం కేసీఆర్ నాయకత్వంలో వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నారు. అలాగే బీ ఆర్ ఎస్ పార్టీ పటిష్టత కోసం అనుక్షణం పనిచేస్తూ.. నియోజకవర్గ ఇంఛార్జిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో అభివృద్ధిని సమీక్షిస్తూ.. సంక్షేమ పథకాల అమలులో క్రియాశీలక భూమిక పోషిస్తూ.. ప్రభుత్వానికి, ప్రజలకు వారధిలా ప్రజలతో మమేకమై పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి మాటల్లో...వచ్చే ఎన్నికల్లో తనపై నమ్మకంతో హుజురాబాద్ నియోజక వర్గం ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి టికెట్ కేటాయించి పార్టీ అభ్యర్థిగా ప్రకటించిన ముఖ్యమంత్రి కెసిఆర్ కు అలాగే పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కి ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా రానున్న ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో ఎన్నికై హుజురాబాద్ నియోజకవర్గం ప్రజలకు సేవ చేస్తూ, ప్రజాసేవకే అంకితమై అనునిత్యం వారికి అందుబాటులో ఉంటూ కంటికి రెప్పలా కాపాడుకుంటానని, వారి ఋణం తీర్చుకుంటానని తెలియజేసారు.

గమ్యం యాప్ పై విస్తృత ప్రచారం కల్పిస్తున్న డిపో మేనేజర్ వెంకటేశ్వర్లు

హుస్నాబాద్ ఆగస్ట్ 21 (ప్రజామంటలు)

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ బస్టాండ్ లో డిపో మేనేజర్ వెంకటేశ్వర్లు గమ్యం యాప్ ను ప్రయాణికులకి డౌన్ లోడ్ చేయించి యాప్ యొక్క ప్రయోజనాలను ప్రయాణికులకు వివరించారు. యాప్ ద్వారా మొత్తం 4170 బస్ సర్వీస్ లను ట్రాక్ చేయవచ్చు అని బస్ నంబర్ తో కానీ రూట్ ఎంటర్ చేయడం ద్వారా బస్ వివరాలను తెలుసుకోవచ్చు అని తెలిపారు అలాగే టీ 9 టికెట్ ను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది ప్రయాణికులు పాల్గొన్నారు.

జనగామ బిఆర్ఎస్ అభ్యర్థి ప్రకటన పెండింగ్‌లో పెట్టిన కెసిఆర్

జనగామ ఆగస్ట్ 21 (ప్రజామంటలు)

బిఆర్ఎస్ అసెంబ్లీ టికెట్ల జాబితాను ముఖ్యమంత్రి కేసీఆర్ సోమవారం మధ్యాహ్నం తెలంగాణ భవన్ లో విడుదల చేశారు. జనగామ జిల్లాలో మూడు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా జనగామ నియోజకవర్గ అభ్యర్థి ప్రకటన పెండింగ్‌లో పెట్టారు. త్వరలో పలువురితో చర్చించి ప్రకటిస్తామని కెసిఆర్ తెలిపారు. పాలకుర్తి నుండి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు తిరిగి ఇచ్చారు. జనగామ జిల్లాలోని మూడు నియోజకవర్గాలు జనగామ,పాలకుర్తి, స్టేషన్ ఘన్‌పూర్. కాగా స్టేషన్ ఘన్‌పూర్ అభ్యర్థిగా తాటికొండ రాజయ్యను మారుస్తూ కడియం శ్రీహరికి అవకాశం ఇచ్చారు. జనగామ అభ్యర్థి ప్రకటన పెండింగ్‌లో పెట్టడంతో ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి తన ప్రయత్నాలు ముమ్మరం చేశారు. జనగామ అభ్యర్థి ప్రకటన నిలిపివేయడం జనగామ ప్రజలు మొదటి విడతలోనే అభ్యర్థి ప్రకటన వస్తుందని ఆశించారు. కానీ నిరాశే ఎదురైంది.

హుస్నాబాద్ లో మూడోసారి ఎగిరేది గులాబీ జెండానే అభ్యర్థిగా నా పేరు ప్రకటించినందుకు సీఎం కేసీఆర్ కి ధన్యవాదములు : ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్

హుస్నాబాద్ ఆగస్ట్ 21 (ప్రజామంటలు)

రానున్న అసెంబ్లీ ఎన్నికలకు మొదటి లిస్టులో హుస్నాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థిగా నాపై నమ్మకం ఉంచి నా పేరు ప్రకటించినందుకు సీఎం కేసీఆర్ కి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటి రామారావు కు నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే ఎజెండాగా రానున్న ఎన్నికలలో నేను (వొడితెల సతీష్ కుమార్) నా హుస్నాబాద్ నియోజకవర్గం నుండి సీఎం కేసీఆర్ ఆశీర్వాదంతో మూడోసారి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నాను. ఇంతకుముందు రెండుసార్లు ఎమ్మెల్యేగా హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి దిశలో నడిపిస్తూ నా యొక్క ప్రజల కష్ట సుఖాలలో పాలు పంచుకొని వారి వెన్నంటి ఉన్నాను. ఈసారి హుస్నాబాద్ నియోజకవర్గంలోని నా ప్రజలందరూ నాకు భారీ మెజారిటీ ఇస్తారని ధీమాతో నా యొక్క భవిష్యత్తు కార్యాచరణతో ముందుకెళ్తానన్నారు హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీష్ కుమార్.

జగిత్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే గా ప్రస్తుత ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ కి మరొకసారి అవకాశం కల్పించిన పార్టీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి కేసీఆర్ కి ధన్యవాదాలు తెలుపుతూ తిప్పన్నపేట గ్రామంలో బాణాసంచా పేల్చి సంబరాలు జరిపిన తిప్పన్నపేట గ్రామ యువకులు

ధర్మారం నుండి షుగర్ ఫ్యాక్టరీ వరకు పాదయాత్ర విజయవంతం చేయండన్న జువ్వాడి కృష్ణారావు

కోరుట్ల ఆగస్ట్ 21 (ప్రజామంటలు)

ధర్మారం నుండి ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ వరకు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు చేసే పాదయాత్రను విజయవంతం చేయాలని కోరారు షుగర్ ఫ్యాక్టరీ తెరిపించే అంత వరకు ప్రతి నెల 22వ తారీకు కాంగ్రెస్ పార్టీ తరుపున పాదయాత్ర కొనసాగుతుందని తెలిపారు బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఫ్యాక్టరీ ముసివేయడం జరిగింది స్థానిక కోరుట్ల ఎంఎల్ఏ విద్యాసాగర్ రావు తెరిపిస్తా అని చెప్పి రైతులకు బుటకపు మాటలతో ఎన్నికల్లో గెలిచి ఇప్పుడికి వరకు ఫ్యాక్టరీ తెరిపించకపోవడం వల్ల రైతుల గోస ఉసురు తగిలి ఈసారి బిఆర్ఎస్ ప్రభుత్వానికి రైతులు ప్రజలు బుద్ధి చెప్పుతారు రేపు జరిగే పాదయాత్రను స్వచ్ఛందంగా విజయవంతం చేయాలనీ జువ్వాడి కృష్ణారావు అన్నారు. ఇబ్రహీంపట్నం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూడ శ్రీకాంత్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ కోరుట్ల నియోజకవర్గ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి, గోపిడి అక్కిపెల్లి, దశరథ్, రాజేందర్, రుకుం, నర్సారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదులకు హెల్త్ కార్డ్స్ పంపిణి

కోరుట్ల ఆగస్ట్ 21 (ప్రజామంటలు)

తెలంగాణ రాష్ట్ర న్యాయవాదుల వెల్ఫేర్ ట్రస్ట్ సలహా మండలి సభ్యులు పివి రాజ్ కుమార్ కోరుట్ల బార్ సభ్యులకు హెల్త్ కార్డ్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సలహా మండలి సభ్యులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్ర శేఖర్ రావు అప్పటి రాష్ట్ర సాధన లో న్యాయవాదుల పాత్ర ని గుర్తించి న్యాయవాదుల సంక్షేమం కొరకు 100 కోట్లు కేటాయించడంతో పాటు న్యాయవాదుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని హెల్త్ ఇన్సూరెన్స్ ఇవ్వడం జరిగింది అని ఆ క్రమంలోనే తెలంగాణ సాధించుకున్న నాటి నుండి ప్రతీ సంవత్సరము హెల్త్ కార్డ్స్ ప్రభుత్వ సహకారంతో న్యాయవాదులకు అందజేయడం జరుగుతుంది అని అట్లాగే ప్రమాదవశాత్తు మరణించిన న్యాయవాదులకు వది లక్షల డెత్ బెనిఫిట్ ఇవ్వడం జరుగుతుందని మరియు న్యాయవాదులకు హెల్త్ ఇన్సూరెన్స్ కల్పించడానికి కృషి చేసిన ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినిపల్లి వినోద్ కుమార్ కు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కు కృతజ్ఞతలు తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు బద్ది నర్సయ్య, ప్రధాన కార్యదర్శి బైరి విజయ్, తోకల రమేష్, కటుకం రాజేంద్రప్రసాద్, గంగుల రాంగోపాల్, షేర్ నర్సారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మార్కండేయ పురాణం గ్రంథ ఆవిష్కరణ

జగిత్యాల ఆగస్ట్ 21 (ప్రజామంటలు)

జిల్లా కేంద్రంలోని శ్రీ భక్త మార్కండేయ దేవాలయంలో సత్సంగం 16వ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం మార్కండేయ పురాణం గ్రంథావిష్కరణ ప్రముఖ పౌరాణిక వేద పండితులు బ్రహ్మశ్రీ తీగుళ్ల విష్ణు శర్మ, ఆలయ అర్చకులు శ్రీనివాస్ శర్మ, రుద్రంగి గోపాలకృష్ణ శర్మ చేతుల మీదుగా జరిగింది. నాగుల పంచమి సందర్భంగా ఒకవైపు మాతలు నాగ పూజలు చేస్తుండగా, మరోవైపు సత్సంగ్ సభ్యులు భజనలు చేశారు. ఈనాటి కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు ఆకుబత్తిని శ్రీనివాసు, తాటిపాముల వినోద్, భోగరాజు, మానపురి శ్రీనివాసు, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం, పాంపట్టి రవీందర్, కస్తూరి శ్రీనివాస్, మార కైలాసం, కోటగిరి శ్రవణ్ కుమార్, గుడికందుల వెంకన్న, ఆలయ డైరెక్టర్లు. బొద్దున రాజేష్, మ్యాన రమేష్, చెట్టిపల్లి గణేష్, రాజేందర్, గుండేటి స్వరాజ్యలక్ష్మి, మ్యాన శబరి, తదితరులు పాల్గొన్నారు.

నగరపాలికలో నిధుల వేట!

తిరుపతి :తిరుపతి నగరపాలక సంస్థ వార్షిక ఆదాయం రూ.120 కోట్లు. ఇప్పటికే జగనన్న కాలనీలు, స్మార్ట్‌సిటీ పనులు, ఇతర ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలకు రూ.65 కోట్ల పనులు కౌన్సిల్ ద్వారా ఆమోదించింది. అద నంగా మాస్టర్‌ప్లాన్ కోసం ఆమోదించిన నిధులతో రూ.100 కోట్లకు పైగా సాధారణ నిధుల నుంచే వినియోగించాల్సి రావడంతో భవిష్యత్ అవసరాలు తీర్చడం కష్టతరంగా మారనుంది. నిధుల సేకరణకు పన్నుల వసూళ్లపై దృష్టి సారించి ఒత్తిడి చేస్తున్నారు. తిరుపతిలో మాస్టర్‌ప్లాన్ రోడ్లలో కొన్ని ప్రారంభమై నిర్మాణంలో ఉండగా.. కొత్తగా 13.77 కి.మీ నిడివిగల మరో 13 రోడ్ల నిర్మాణాల్ని మార్చి 31 నాటికి పూర్తి చేయనున్నట్లు ప్రకటించారు. వీటికి నిధులు సమకూర్చడంలో కౌన్సిల్, అధికారులు అవలంబిస్తున్న వైఖరి విమర్శలకు తావిస్తోంది. నగరపాలిక పరిధిలోని 13 మాస్టర్‌ప్లాన్ రోడ్ల నిర్మాణానికి రూ.40 కోట్లు అవసరమని ప్రాథమికంగా అంచనా వేశారు.

పారదర్శకంగా జరిగిన మద్యం దుకాణాల లాటరీ ప్రక్రియ జాబితాపూర్ మద్యం దుకాణానికి అత్యధికంగా 80 దరఖాస్తులు :జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా

జగిత్యాల ఆగస్ట్ 21 (ప్రజామంటలు)

ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో ప్రజలలో విస్తృత ప్రచారం. మొత్తం 71 దుకాణాలకు 2,636 దరఖాస్తులు స్వీకరణ జగిత్యాల పట్టణంలో గెజిట్ నెంబర్ 26 ఓపెన్ క్యాటగిరిలో జాబితాపూర్ మద్యం దుకాణానికి అత్యధికంగా 80 దరఖాస్తులు. రెండో వరుసలో గొల్లపల్లి మధ్యన దుకాణానికి 70 దరఖాస్తులు. నూతన మద్యం పాలసీకి నిర్వహించిన మద్యం టెండర్లకు అనూహ్యమైన స్పందన. రాష్ట్రంలో కొత్త మద్యం దుకాణాలకు నిర్వహించిన లాటరీలో పారదర్శకంగా 71 దుకాణాల కేటాయింపు కొనసాగుతుంది. 71 కొత్త దుకాణాలకు 2,636 దరఖాస్తులు రాగా.. సోమవారం నూతన మద్యం పాలసీ – 2023 సంవత్సరంకి సంబందించి జగిత్యాల జిల్లా విరూపాక్షి గార్డెన్స్ లో లాటరీ పద్ధతిలో జరుగుతున్న మద్యం షాపులు కేటాయింపు కార్యక్రమం జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా ఆధ్వర్యంలో ఎక్సైజ్ శాఖ సమన్వయంతో ముందుగా జగిత్యాల పట్టణ పరిధిలో 01–33 మద్యం దుకాణాలకు లాటరీలు నిర్వహించారు. అనంతరం 33 నుండి 46 ధర్మపురి పట్నం సంబంధించి మరియు 47 నుండి71 వరకు మెట్పల్లి కి సంబంధించి మద్యం దుకాణాల లాటరీ ప్రశాంతంగా జరుగుతుంది దరఖాస్తుదారుల సమక్షంలో దుకాణాల సీరియల్ నంబర్ ఆధారంగా టోకెన్లను డబ్బాలో వేసి జిల్లా కలెక్టర్ టెండర్ కోడ్ చేసిన దరఖాస్తుదారుల ఆధ్వర్యంలో స్వయంగా వారికి వివరిస్తూ లాటరీ తీసి గెలుపొందిన. వారి వివరాలు ప్రకటించడం జరిగింది. అత్యంత కోలాహలం నడుమ ఈ ప్రక్రియ కొనసాగింది. ఉత్కంఠభరితమైన వాతావరణంలో మద్యం దుకాణాలకు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు లాటరీలో షాపు దక్కించుకున్న ఆనందంతో ఉత్సాహవంతమైన వాతావరణం కనిపించింది. ఒక్క మద్యం దుకాణానికి ఒక్కరు ఎన్నైనా దరఖాస్తులు దాఖలు చేసే వెసులుబాటు ఉండటంతో ఎంతో మంది తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు తమ కుటుంబ సభ్యుల పేర్లతో, మహిళల పేర్లతోనూ దరఖాస్తులు అందించారు. ఎక్సైజ్ మద్యం దుకాణాల లాటరీ ప్రక్రియను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలు ఎక్సైజ్ పాలసీని అనుసరించి జీవో ఎంఎస్ నెంబర్ 86 ప్రకారం రెవిన్యూ ఎక్సైజ్ శాఖ 1–08–2023 కి సంబంధించి ఆగస్టు 04 నుండి 18 వరకు దరఖాస్తు స్వీకరించుకోవడం జరిగిందని పాత మద్యం షాపులు 30.11.2023 వరకు కొనసాగుతాయని కొత్త షాపులు 01.12.2023 నుండి అమలులోకి వస్తాయని చెప్పారు. అలాగే జగిత్యాల జిల్లాలో 01 నుండి 32 వరకు మద్యం దుకాణాలకు ధర్మపురికి సంబంధించి 33 నుండి 46 వరకు మెట్పల్లి కి సంబంధించి 47 నుండి 71 వరకు మొత్తం ఈరోజు 71 మద్య దుకాణాలకు లాటరీ ప్రక్రియను ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించడం జరిగిందని, 14 మద్యం దుకాణాలు గౌడ సామాజిక వర్గానికి 08 ఎస్సీ సామాజిక వర్గానికి మిగతా 49 మద్య దుకాణాలు ఓపెన్ క్యాటగిరిలో లాటరీ ద్వారా కేటాయించబడుతున్నాయని చెప్పారు. 2636 దరఖాస్తులు గాను 52 కోట్ల 72 లక్షలు ప్రభుత్వ ఖజానాకు జమ చేయడం జరిగిందని అన్నారు. డ్రా ప్రక్రియ సజావుగా సాగేందుకు పోలీస్, అగ్నిమాపక, వైద్య ఆరోగ్యశాఖ ఎంతగానో తోడ్పాటు అందించారని అన్నారు. లాటరీలో గెలుపొందిన కొత్త షాపులు వారికి డిసెంబర్ 1 నుంచి కొత్త మద్యం దుకాణాలు తెలుసుకుంటాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సూపరిండెంట్ మద్యం దుకాణాలకు దరఖాస్తు సమర్పించిన అధిక సంఖ్యలో వ్యాపారస్తులు పాల్గొన్నారు.

దేశంలోనే అత్యుత్తమ కార్ల విక్రయ సంస్థగా ఫార్చ్యూన్ టోయోటాడైరెక్టర్ నీరవ్ మోడీ

సనత్నగర్ ఆగస్ట్ 21 (ప్రజామంటలు)

ఫార్చ్యూన్ టోయోటా బృందం అద్భుతమైన కృషితో నూతన ఉత్పత్తుల మూలంగా దేశంలోనే అత్యుత్తమ కార్ల విక్రయ సంస్థగా పేరుగాంచిందని ఫార్చ్యూన్ టోయోటా డైరెక్టర్ నీరవ్ మోడీ అన్నారు. సనత్ నగర్ లో ఫార్చ్యూన్ టయోటా బృందం నూతనంగా నగరంలో రెండవ టయోటా డీలర్ షిప్ షో రూమ్ ను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టయోటా కిర్లోస్కర్ మోటార్ అసోసియేట్ జనరల్ మేనేజర్ మహారాజ్ ముఖర్జీ, టయోటా కిర్లోస్కర్ మోటార్ డిప్యూటీ మేనేజర్ వశిస్ట్ లు పాల్గొని నూతన షోరూం తో పాటు వర్క్ షాప్ లను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఈ ఏడాదిలో 25 వందల టయోటా కార్లను విక్రయించినట్లు వాటిలో రెండువేల కంటే ఎక్కువ హైదరాబాదులోనే విక్రయించడం గొప్ప మైలురాయిగా అభివర్ణించారు. నగరంలో రెండవ షోరూం ప్రారంభించడం పట్ల సంతోషంగా గర్వంగా ఉందన్నారు. ఫార్చ్యూన్ టయోటా కార్ల వినియోగదారుల మద్దతు అద్భుతం అని

అన్నారు. త్వరలోనే రుమియాన్ అనే నూతన కారుని కూడా మార్కెట్లోకి టోయోటా సంస్థ ఆధ్వర్యంలో ప్రవేశపెడు తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫార్చ్యూన్ టయోటా డైరెక్టర్ నీరవ్ మోడీ, ఆశిష్ మోడీ, రవి ప్రకాష్, రమణ కుసుం, మునీప్ పంజాబీ, కోటి శ్రీనివాస్, అశ్విన్, టయోటా కార్య నిర్వహణ అధికారి నరేష్ లు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి క్రీడల్లో పతకాలు సాధించిన గురుకుల విద్యార్థినీలు

జగిత్యాల ఆగస్టు 21 (ప్రజామంటలు)

తెలంగాణ అథ్లెటిక్స్ అసోసియేషన్ వారు నిర్వహించిన రాష్ట్ర స్థాయి మీడిల్ డిస్టెన్స్ మరియు లాంగ్ డిస్టెన్స్ పరుగు పందాలు హైద్రాబాద్ లోని గోల్కొండ ఆర్టిలరీ ఆర్మీ సెంటర్ లో ఆదివారం ప్రారంభించారు. ఇందులో భాగంగా జరిగిన వివిధ పరుగు పందాల్లో జగిత్యాల జిల్లా నుంచి 9 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో జిల్లా తరపున జగిత్యాల పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా గురుకుల డిగ్రీ కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్న మామిడాల సాత్వికాంజలి 18 సంవత్సరాల విభాగంలో పాల్గొని 1500 మీటర్ల పరుగు పందెంలో ప్రథమంగా నిలిచి, బంగారు పథకాన్ని సాధించింది. ఇదే కళాశాలలో డిగ్రీ తృతీయ సంవత్సరం చదువుతున్న మంద రచన 20 సంవత్సరాల లోపు మహిళల విభాగంలో 800 మీటర్ల పరుగు పందెంలో కాంస్య పథకాన్ని సాధించినట్టు జగిత్యాల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి ఏలేటి ముత్తయ్యరెడ్డి తెలిపారు. వీరి ప్రతిభను తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గోలి శ్రీలత, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ యల్. హరీరామ్, కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థినిలను అభినందించారు.

బహుజన్ సమాజ్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జిగా పూదారి నిశాంత్ కార్తికేయ గౌడ్

మెట్ పల్లి ఆగస్ట్ 21 (ప్రజామంటలు)

మెట్ పల్లి బహుజన్ సమాజ్ పార్టీ కార్యాలయంలో బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి ఆధ్వర్యంలో బహుజన్ సమాజ్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జిగా పూదారి నిశాంత్ కార్తికేయ గౌడ్ ని నియమిస్తున్నట్టు తెలిపారు. అనంతరము నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం పుప్పాల లింబాద్రి మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గంలో బహుజన్ పార్టీ బహుజనుల సహకారంతో గెలుపొందని అదేవిధంగా నియోజకవర్గం ఇన్చార్జిగా నిశాంత్ కార్తికేయ గౌడు సామాజిక వర్గానికి చెందిన నియమించడం జరిగిందని నియమించి ప్రతి గ్రామ గ్రామాన పార్టీ అభివృద్ధికి కృషి చేస్తారని నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించినట్టు అదేవిధంగా పార్టీని కలిసికట్టుగా బలోపేతం చేసి నియోజకవర్గంలో ఎమ్మెల్యే గా గెలిపించుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీఎస్పీ

పార్టీ అధ్యక్షులు పుప్పాల లింబాద్రి జిల్లా ఆర్గనైజర్ సెక్రెటరీ బత్తుల లక్ష్మణ్ నియోజకవర్గ నాయకులు కోలా రాములు నియోజకవర్గ అధ్యక్షులు గోరువంతుల ప్రభాకర్, టౌన్ అధ్యక్షులు భునగిరి అమర్, శివరాత్రి శంకర్, తదితర బహుజన సమాజ్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతే ధ్యేయంగా ముందడుగు

- టీపీసీసీ మెంబర్- మర్రి ఆదిత్య రెడ్డి

సనత్నగర్ ఆగస్ట్ 21 (ప్రజామంటలు)

సనత్ నగర్ నియోజకవర్గం బన్సీలాల్ పేట్ పరిధిలోని పద్మారావు నగర్ శ్రీ నాగేంద్రమ్మ ఎల్లమ్మ ఆలయంలో నాగుల పంచమి పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఆలయాన్ని ఎంసీఆర్ఎఫ్ చైర్మన్, టీపీసీసీ సభ్యులు మర్రి ఆదిత్య రెడ్డి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక మహిళలకు 300ల చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మర్రి ఆదిత్య రెడ్డి మాట్లాడుతూ.... మర్రి చెన్నారెడ్డి ఫౌండేషన్‌తో వేలాది మంది ఆడబిడ్డలకు ఉపాధి కల్పిస్తున్నామన్నారు. ఫౌండేషన్ తరఫున ప్రతి ఒక్కరికీ ఉన్నత స్థాయిలో నైపుణ్యాలు నేర్పిస్తున్నామన్నారు. సనత్ నగర్ పరిధిలోని ఆడబిడ్డలకు కూడ నైపుణ్య శిక్షణ అందించి వారి ఆదాయ మార్గాలను మెరుగుపరుస్తామని అన్నారు. అనంతరం బన్సీలాల్ పేట డివిజన్ పరిధిలోని గాంధీ నగర్, మోండ మార్కెట్ పరిధిలోని సాంబమూర్తి నగర్ పరిధిలో ఉన్న ఆలయాలను సందర్శించారు. అన్నదాన కార్యక్రమంలో పాల్గొని స్థానిక నేతలతో కలిసి భోజనం చేశారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి వారి కష్టాలు తీర్చే బాధ్యత తీసుకుంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆర్. కృష్ణ ముదిరాజ్, ఆర్. నర్సింగ్ రావు, తిరుపతి, శంకర్, కృష్ణా, సాయి, రాణి, ఎన్. విఠల్, డా. శివకుమార్ లాల్, వేద్ ప్రకాశ్ యాదవ్, బస్వరాజ్, చక్రం ప్రభాస్, ప్రసాద్ బాబు, సీ.సురేశ్, బి. రమేశ్, కె. రమేశ్, లక్ష్మణ్‌రావు, శ్రీకాంత్, రవిశంకర్ పాల్గొన్నారు.

మంథని నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పుట్ట మధుకర్‌గులాబీ నాయకుల సంబరాలు

మహాదేవపూర్ ఆగస్ట్ 21 (ప్రజామంటలు)

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో మంథని నియోజక వర్గం రాబోయే శాసనసభ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పుట్ట మధుకర్ ను ప్రకటించడంతో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు గ్రామపంచాయతీ నుండి బస్టాండ్ వరకు ర్యాలీగా వచ్చి టపాసులు పేలుస్తూ స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు చేసుకున్నారు ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కాళేశ్వర ముక్తేశ్వర దేవస్థానం చైర్మన్ లింగంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ.... మంథని ఎమ్మెల్యేగా పుట్ట మధు గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేసి అసెంబ్లీకి పంపిస్తాం అని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీపతి బాపు, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పెండ్యాల మమత, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కూచిపూడిలో ధనశ్రీకి నంది అవార్డు

భీమదేవరపల్లి ఆగస్టు 21 (ప్రజామంటలు)

ఆదర్శ కళానిలయం త్యాగరాయ గానసభ హైదరాబాద్ లో నిర్వహించిన నటరాజ నాట్య నీరాజనం నృత్య ప్రదర్శనలో ముల్కనూర్ గ్రామానికి చెందిన ధనశ్రీ తన ప్రతిభతో పలువురిని ఆకట్టుకుంది. హనుమకొండ మయూరి నాట్య కళాక్షేత్రం కుండే అరుణరాజ్ కుమార్ ఆధ్వర్యంలో ధనశ్రీకి కూచిపూడిలో ప్రతిభను గుర్తించి నంది అవార్డుతో పాటు ప్రశంసాపత్రం అందజేశారు. ఈ అవార్డు ఎంఎస్ శ్రీనివాస్ (హనుమాన్ చాలిస్ డివోషనల్ గాయకుడు) గురువు కుండే అరుణరాజ్ కుమార్ చేతుల మీదుగా అందుకుంది. ధనశ్రీ ప్రతిభను గుర్తించి నంది అవార్డు రావడం చాలా సంతోషం అని తెలిపారు. తమ పాపకు అవార్డు రావడం పట్ల పాప తల్లిదండ్రులు రామారపు సంధ్యారాణి రాజు హర్షం వెలిబుచ్చారు.

మొగిలిపేట్ నాగలయంను దర్శించుకున్న జువ్వాడి కృష్ణారావు

మల్లాపూర్ ఆగస్ట్ 21 (ప్రజామంటలు)
మల్లాపూర్ మండలం మొగిలిపేట గ్రామంలో నూతనంగా నిర్మించడానికి శ్రీ కోటి లింగేశ్వరా స్వామి దేవాలయానికి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొని నాగాలయంను దర్శించుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు. అర్చకులు ఆశీర్వదించి ప్రసాదాన్ని అందించారు. వీరితో పాటు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి, గోపిడి అక్కేపెల్లి, గోల్కొండ రమేష్, రాంరెడ్డి మరియు గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఐ ఓట్ ఫర్ ష్యూర్ నినాదంతో 5కే రన్ ప్రారంభించిన ఆర్డీఓ రాజు

హుజురాబాద్ ఆగస్ట్ 21 (ప్రజామంటలు)
'ఐ ఓట్ ఫర్ ష్యూర్' అనే నినాదంతో 5కే రన్ ను సోమవారం ఉదయం 6 గంటలకు ముఖ్య అతిథిగా ఆర్డిఓ రాజు పాల్గొని ప్రారంభించారు. 5కే రన్ స్థానిక అంబేద్కర్ చౌరస్తా నుండి జమ్మికుంట రోడ్డు రంగాపూర్ శివారు హెచ్ పి పెట్రోల్ పంప్ వరకు మరల హెచ్ పి పెట్రోల్ పంప్ నుండి తిరిగి అంబేద్కర్ చౌరస్తా వరకు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తహశీల్దారు విజయ్ కుమార్, ఏసిపి జీవన్ రెడ్డి, పట్టణ సిఐ బొల్లం రమేష్, మునిసిపల్ కౌన్సిలర్ తాళ్లపెల్లి శ్రీనివాస్, మునిసిపల్ కమిషనర్ సల్వాది సమ్మయ్య, హుజురాబాద్ వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గోవర్ధన్, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కనక సోమేశ్వర కొండపైన పూజలు, మొదటి సోమవారం అన్నదానం

మల్లాపూర్ ఆగస్ట్ 21 (ప్రజామంటలు)
మల్లాపూర్ మండల కేంద్రంలో ఉన్న కనక సోమేశ్వర కొండపైన శ్రావణమాసం మొదటి సోమవారం ను పురస్కరించుకొని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వరద పాశం మొక్కులు చెల్లించుకున్నారు. కొండ ఎక్కి వచ్చిన భక్తులకు కొండ కింద మల్లాపూర్ దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో మెట్ పల్లి వాస్తవ్యులు లింగ శ్రీకాంత్ గుప్తా వారి సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు సంఘ చిన్న రాజన్న, సభ్యులు చింతలూరి రంజిత్, ఇల్లెందుల తుకారాం, డాక్టర్ స్వామి, నారాయణ బండారు రమేష్, ధనుష్, తదితరులు పాల్గొన్నారు.

కల్వకుంట్ల సంజయ్ కి శుభాకాంక్షలు తెలిపిన యస్.టీ. యూనియన్ కోరుట్ల నియోజకవర్గ అధ్యక్షుడు జరుపుల రమేష్ నాయక్

మల్లాపూర్ ఆగస్ట్ 21 (ప్రజామంటలు)
బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సౌమ్యుడు నియోజకవర్గ పేద ప్రజలకు డాక్టర్ గా అన్నివేళలా అండగా ఉండే కోరుట్ల నియోజకవర్గానికి భవిష్యత్తు అభివృద్ధి
ప్రదాత యువ నాయకుడు మన కల్వకుంట్ల సంజయ్ కుమార్ కు కోరుట్ల నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ టికెట్ ఇచ్చి ఎమ్మెల్యేగా అవకాశం కల్పించిన బిఆర్ఎస్ పార్టీ అధినేత తెలంగాణ ప్రదాత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కి, కల్వకుంట్ల తారక రామారావు కి నా హృదయపూర్వక ధన్యవాదాలు. జరుపుల రమేష్ నాయక్ యస్టీ యూనియిన్ కోరుట్ల నియోజక వర్గ అధ్యక్షులు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో దద్దరిల్లిన కలెక్టర్ ముట్టడి ప్రభుత్వ విద్యారంగాన్ని నాశనం చేస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వం

హనుమకొండ ఆగస్ట్ 21 (ప్రజామంటలు)
ఎస్ఎఫ్ఐ భారతీయ విద్యార్థి ఫెడరేషన్ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సోమవారం విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో హనుమకొండ కలెక్టరేట్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మిర్రీన్ సుల్తానా, మంద శ్రీకాంత్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ విద్యారంగాన్ని పూర్తిగా విస్మరించిందని తెలిపారు. గత మూడు సం.ల నుండి 51,751 కోట్ల స్కాలర్షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకుండా, పేద విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటుందని ఆవేదన వ్యక్తంచేశారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అమలు చేస్తామని పథకాన్ని ప్రవేశపెట్టారే తప్ప ఇప్పటివరకు ఆ పథకం అమలు జరిగింది లేదని తెలిపారు. ప్రభుత్వ గురుకులాలు, ఎస్ఎంఎహెచ్ హాస్టల్లో అద్దె భవనాలలో నడుస్తున్నటువంటి దారుణమైన పరిస్థితి కనిపిస్తుందని తెలియజేశారు. పేద విద్యార్థులకు ప్రభుత్వవిద్య అందని ద్రాక్షగా మారిందని ఆవేదన వ్యక్తంచేశారు. హనుమకొండ జిల్లాను రెండో ఎడ్యుకేషన్ హబ్ గా రాష్ట్ర వ్యాప్తంగా మారుతున్నప్పటికీ ఇక్కడ చదువు కుంటున్నటువంటి విద్యార్థులకు ఏ విధమైనటువంటి రక్షణ తెలంగాణ ప్రభుత్వం కల్పించట్లేదని తెలియజేశారు. ఎస్ఎఫ్ఐ డిమాండ్లను అమలు చేయాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు స్టాలిన్, బొచ్చు కళ్యాణ్, జిల్లా సహాయ కార్యదర్శులు సూరం అనూష, హాథిరాం, సాయికృష్ణలతో పాటు పరకాల మండల కార్యదర్శి ప్రశాంత్, ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల కమిటీ సభ్యులు మయూరి, వరుణ్, తేజ లతో పాటు 200 మంది విద్యార్థులు ఈ కలెక్టర్ ముట్టడి కార్యక్రమంలో పాల్గొన్నారు.

అంగన్‌వాడీల నిర్వహణ అస్తవ్యస్తం

అనంతపురం :రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉష శ్రీచరణ్ సొంత ఉమ్మడి జిల్లాలోనే అం గన్‌వాడీల నిర్వహణ అధ్వానంగా తయారైంది. క్షేత్ర స్థాయి కీలక అధికారులైన సీడీపీఓ, సూపర్‌వైజర్ల పనితీరు దయనీయంగా మారింది. రోజువారి విధులకు పంగనామాలు పెడుతున్నారు. దీంతో గర్భిణి, బాలింతలు, బాలలకు పౌష్టికాహారం సక్రమంగా అందడం లేదు. సంబంధిత గ్రామ/వార్డు సచివాలయాల మహిళా సంరక్షణ కార్యదర్శులు(ఎంఎస్‌కే) కొందరు అంగన్‌వాడీ కేంద్రాలకు చుట్టపుచూపులా వెళ్లి వస్తున్నారు. వీరిపైనే సీడీపీఓ, సూపర్‌వైజర్లు ఆధారపడ్డారు. దీంతో పర్యవేక్షణ అటకెక్కింది. కొందరు సీడీపీఓలు నివాసాలకే పరిమితం అవుతున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. చాలా మంది సూపర్‌వైజర్లు సైతం విధులకు డుమ్మా కొడుతున్నారు. క్షేత్ర పర్యటనలను విస్మరించారంటూ ఇటీవల దృశ్య సమీక్షలో రాష్ట్ర స్థాయి అధికారి ప్రస్తావించడం అధ్వాన స్థితికి అద్దం పడుతోంది. ఉమ్మడి జిల్లాలో 5126 అంగన్‌వాడీ కేంద్రాలు.. వాటి పరిధిలో 3,12,412 మంది లబ్ధిదారులు ఉన్నారు. ప్రతి నెలా 25 కోడిగుడ్లు, పిల్లలకు 2.5 లీటర్ల పాలు, గర్భిణి, బాలింతలకు 5లీటర్ల చొప్పున పాలుతోపాటు బియ్యం, కందిపప్పు, కూరగాయలు, ఆకుకూరలు.. వంటి వాటితో పౌష్టికాహారం ఇవ్వాలి. ఈ ప్రక్రియ క్షేత్ర స్థాయిలో అస్తవ్యస్తంగా నడుస్తోంది. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం సీడీపీఓ, సూపర్‌వైజర్ నెలలో 20 రోజులు విధిగా క్షేత్ర పర్యటనకు వెళ్లాలి.
పౌష్టికాహార పంపిణీ, విద్యా బుద్ధులు, పిల్లల ఎత్తు, బరువు కొలతలు తీస్తున్నారా.. లేదా.. పరిసరాలు, పరిశుభ్రత... వంటి అంశాలను ఆరా తీయాలి. క్రమం తప్పకుండా అన్నప్రాసన, సీమంతం కార్యక్రమాలకు హాజరు కావాలి. పరిస్థితి ఇందుకు భిన్నంగా ఉంది. అనేక ప్రాంతాల్లో అంగన్‌వాడీలు డుమ్మా కొడుతున్నారు. ఆయాలే అన్నీ తానై చూసుకుంటున్నారు. సీడీపీఓ, సూపర్‌వైజర్లు తప్పక విధులకు వెళ్లాలి. ప్రతి ఒక్కరూ నెలలో కనీసం 20 రోజులు క్షేత్ర పర్యటన చేయాలి. ఫిర్యాదు చేస్తే విచారించి చర్యలు తీసుకుంటాం. పౌష్టికాహారం సరిగా అందించకపోతే సమాచారం అందించాలి.

తాడిపత్రిలో విచ్చలవిడిగా జూదం

తాడిపత్రి:తాడిపత్రి పురపాలికలో ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ మట్కా ఇతర జూదాలు, అక్రమ మద్యం విక్రయాల వంటివి విచ్చలవిడిగా సాగుతున్నాయి. పట్టణంలో 1.30 లక్షల జనాభా ఉండగా.. సగంపైనే మధ్య తరగతి, దిగువ తరగతి ప్రజలు ఉన్నారు. మధ్యతరగతి, దిగువ తరగతి ప్రజల్లో కనీసం 25 శాతం మంది పైగానే వివిధ రకాల జూదాలకు అలవాటు పడ్డారని అంచనా. ప్రధానంగా అంబేద్కర్‌నగర్, నందలపాడు, సీపీఐ కాలనీ, చేనేత కాలనీ, భగత్‌సింగ్‌నగర్, టైలర్స్ కాలనీ పలు వాటిల్లో మట్కా ఎక్కువగా ఆడుతున్నారు. దీంతో ఆయా కాలనీ ప్రజలు అప్పుల ఊబిలో కూరుకుపోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వీటికి బానిసైన శ్రీనివాసపురానికి చెందిన ఓ యువకుడు అప్పులపాలై ఆత్మహత్య చేసుకున్నాడు. గన్నెవారిపల్లి కాలనీ చెందిన మరో యువకుడు వీటి వల్ల చేసిన అప్పులు తీర్చటానికి ఇంటిని తాకట్టు పెట్టాల్సి వచ్చింది. పట్టణంలో పలుచోట్ల పట్టపగలు ఆరుబయటే పలువురు బీటర్లు మట్కా రాస్తున్నారు. రోజూ మధ్యాహ్నం 12.30 నుంచి 2.00 గంటల వరకు అంబేద్కర్ కూడలిలోని ఫాస్ట్‌ఫుడ్ తోపుడు బండ్ల వద్ద యథేచ్ఛగా మట్కా రాస్తున్నా పోలీసులు పట్టించుకోవటం లేదు. అంబేద్కర్‌నగర్, శివాలయం వీధి, నందలపాడు పలు కాలనీల్లో దాదాపు 20 మందికి పైగా బీటర్లు



మట్కా రాస్తున్నారు. ఆయా కాలనీల్లో కూడా ప్లేయింగ్ కార్డులు కూడా ఆడుతున్నారు. దీంతో కార్మికులు, యువత వాటికి బానిసలై అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. యువత ఎక్కువగా ఆన్‌లైన్ మట్కా, బెట్టింగ్ వంటికి అలవాటుపడి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

గడప గడపన నిలిచిన ప్రగతి పనులు

హిందూపురం:ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రభుత్వం 'గడప గడపకు మన ప్రభుత్వం' అనే కార్యక్రమాన్ని చేపట్టింది. ఆయా ప్రాంతాల ప్రజా ప్రతినిధులు గడప గడపకు వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కారానికి హామీలు ఇస్తు న్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వం ఒక్కో సచివాలయం పరిధిలో సమస్యల పరిష్కారం కోసం రూ.20 లక్షల చొప్పున నిధులు మంజూరు చేసింది. కానీ, పురపాలికల్లో మౌలిక వసతుల అభివృద్ధి పనులు చేపట్టేందుకు బిల్లుల భయంతో గుత్తేదారులు ఆసక్తి చూపడం లేదు.సిమెంటు రోడ్లు, మురుగు కాలువల ఏర్పాటుకు టెండర్లు పిలిచి నా.. గుత్తేదారులు ముందుకు రావడం లేదు. మూడేళ్లుగా ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టకపోవడంతో పట్టణ వార్డుల్లో ఎక్కడ చూసినా సమస్యలు తిష్ఠవేశాయి. ఆరు నెలలవుతున్నా నిధులు ఆశించిన స్థాయిలో విడుదల కాకపోవడం.. ప్రజాప్రతినిధులు అభివృద్ధి పనుల ప్రతిపాదనలు పంపడంలో జాప్యం చేయడం.. బిల్లులు రావనే భయం తో టెండర్లు వేసేందుకు గుత్తేదారులు ఆసక్తి చూపకపోవడంతో ఎక్కడి సమస్యలు అక్కడే మిగిలిపోయాయి. శ్రీసత్యసాయి జిల్లా పరిధిలోని వార్డు సచివాలయాలకు 118 పనులు మంజూరు చేయగా 92 పనులు నేటికీ ప్రారంభం కాలేదు..

మూడోసారి కూడా టిఆర్ఎస్ పార్టీ నుండి ఎమ్మెల్యే సతీష్ బాబుకు టికెట్ ఇచ్చారని బస్టాండ్ కూడలి వద్ద పెద్ద ఎత్తున బాణాసంచాలు కాల్చి సంబరాలు జరుపుకున్న ఎల్కతుర్తి మండల టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, నాయకులు

జగిత్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే గా ప్రస్తుత ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ కి మరొకసారి ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కల్పించిన పార్టీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి కేసీఆర్ కి ధన్యవాదాలు తెలుపుతూ జగిత్యాల పట్టణ మున్సిపల్ పాలకవర్గం, పట్టణ పార్టీ కార్యవర్గం, యూత్ అధ్వర్యంలో బాణాసంచా పేల్చి సంబరాలు జరిపి అనంతరం జగిత్యాల పట్టణంలో కొత్త బస్టాండ్, పాత బస్టాండ్, తీన్ ఖని మీదుగా భారీ సంఖ్యలో బైక్ ర్యాలీ చేశారు.

అర్ద రాత్రి వ్యక్తి దారుణ హత్య

కోరుట్ల ఆగస్ట్ 21(ప్రజామంటలు): జగిత్యాల జిల్లా మెట్టుపల్లి పట్టణంలో ఆదివారం రాత్రి కన్నం సతీష్ అనే వ్యక్తి దారుణ హత్య కు గురయ్యాడు. వివరాల్లోకి వెళితే మెట్టుపల్లి పట్టణంలోని ఎస్సై శ్యామ్ రాజ్ కథనం మేరకు వెంకట్రావ్ పేట కాలానీలో ఒక బార్ వద్ద చావిడి ప్రాంతానికి చెందిన కన్నం సతీష్ ను గుర్తు తెలియని వ్యక్తులు అతి దారుణంగా కొట్టి చంపారు. సమాచారం తెలుసుకొన్న పోలీస్ లు సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించగా అప్పటికే సతీష్ మృతి చెందినట్లు ధ్రువీకరించారు. నిందితులకోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశామని ఎస్సై తెలిపారు. మృతునికి భార్య, కుమారుడు ఉన్నారు. హత్య కు సంబందించిన కారణాలు తెలియాల్సి ఉంది.

నిర్వహణ లోపంతో ప్రజాధనం వృథా..!

గోదావరిఖని : రామగుండం నగరపాలక అధికారుల నిర్లక్ష్యం, నిర్వహ ణ లోపంతో ప్రజాధనం వృథా అవుతోందన్న విమర్శలు వినిపిస్తున్నా యి. అవసరం లేని చోట అభివృద్ధి పేరిట నిధులు వెచ్చించే అధికారు లు అవసరమైన చోట పనులపై దృష్టి సారించడం లేదు. హనుమాన్ నగర్‌లో మహిళా సామాజిక భవన నిర్మాణం కోసమంటూ జిల్లా పరిషత్తు బాలుర పాఠశాలను కూల్చేసి దాని స్థానంలో పనులు మొదలు పెట్టిన నగరపాలిక పునాదుల్లోనే వదిలేసింది. నగరపాలక కూరగాయల మార్కెట్ ఆవరణలో చిరు వ్యాపారుల కోసమంటూ సుమారు రెండు దశాబ్దాల క్రితం దాదాపు రూ.5 లక్షల వ్యయంతో చేపట్టిన నిర్మాణాన్ని వినియోగంలోకి తేకపోవడంతో క్రమక్రమంగా శిథిలావస్థకు చేరుకుంటోంది. సుమారు రెండేళ్ల క్రితం వాటిని తొలగించి వ్యాపారుల కోసమంటూ మరో వైపున నిర్మించిన షెడ్లను సైతం వినియోగంలోకి తీసుకురాలేదు. గౌతమినగర్, జ్యోతినగర్, గోదావరి నది ఒడ్డున నిర్మాణాలు చేపట్టినా ఉపయోగంలోకి తేకపోవడంతో శిథిలమవుతున్నా యి. అవసరం లేకపోయినా కూరగాయల మార్కెట్‌పై రూ.కోటి వ్య యంతో షెడ్ల నిర్మాణం చేపట్టిన బల్దియా వాటిని వినియోగంలోకి తీసుకురావడాన్ని విస్మరిస్తోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. నగరపాలిక ప్రణాళిక లోపంతో ఇలా అనేక చోట్ల ప్రజాధనం వృథా అవుతున్న సంఘటనలున్నాయి. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

తాగునీటికి కటకట..

మణుగూరు: చినరాయిడెం ఇన్‌టేక్ వెల్ వద్ద మోటార్లకు నీరు పూర్తి స్థాయిలో అందటం లేదు. దీంతో మోటార్లను నిరంతరం నడిపించకుండా నీటి ఊట పెరిగినప్పుడల్లా నడిపిస్తూ సరఫరా చేస్తున్నారు. పట్టణంలో సాధారణంగా ప్రతి వార్డుకూ రెండు రోజులకోసారి గంటపాటు తాగునీటిని సరఫరా చేస్తుంటారు. దీన్ని ప్రస్తుతం అరగంటకు కుదించారు. ఫలితంగా వారం నుంచి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గోదావరిలో నీటి ప్రవాహం క్రమేణా తగ్గుతున్న నేపథ్యంలో మణుగూరుకు నీటి సమస్య మరింత తీవ్రం కాకముందే నదిలో మరోవైపు ప్రవాహాన్ని యంత్రాల సాయంతో ఇన్‌టేక్ వైపు మళ్లించాలి. సింగరేణి సహకారంతో కొన్ని వార్డులకు నీటి సరఫరా చేసేలా ప్రణాళిక చేపట్టాలి.ట్యాంకర్లను సిద్ధంగా ఉంచాలి.పైపు లీకేజీల ను నివారించాలి. పట్టణంలో నీటి కుళాయిలకు బిరడాలు లేవు.దీంతో కుళాయిల వద్ద నీరు వృథాగా పోతుంది. రాజుపేట, బాపనకుంట, ఇందిరానగర్,కాళీమాతా ఏరియా,పైలట్ కాలనీ వీధి తదితర ప్రాంతాల్లో ఈ సమస్య తీవ్రంగా ఉంది.

ఎండలతో సతమతం

- అంగన్‌వాడీ కేంద్రాల్లో ఫ్యాన్లు లేక చిన్నారుల అవస్థలు

మహబూబ్‌నగర్ : క్రమక్రమంగా ఎండల తీవ్రత పెరుగుతోంది. పగటి ఉష్ణోగ్రతలు పెరగడంతో ఉక్కపోతతో అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులు సతమతం అవుతున్నారు. అద్దె భవనాల్లో కొనసాగుతున్న చోట అసలే ఇరుకు గదుల్లో అవస్థ పడుతున్నారు. దీనికి తోడు ఫ్యాన్లు లేక చిన్నారుల అవస్థ దయనీయంగా మారింది. వీరితో పాటు ఒక్కపూట సంపూర్ణ భోజనం తీసు కోవడానికి, పౌష్టికాహారం కోసం వచ్చే గర్భిణులు, బాలింతలకు కనీస వసతులు ఉండటం లేదు.
జిల్లాలో వారం రోజులుగా పరిశీలిస్తే పగటి ఉష్ణోగ్రతలు 35 నుంచి 36 డిగ్రీల సెల్సియస్ వరకు నమోదు అయ్యాయి. వేసవి ఎండలు మరింత ముదిరే అవకాశం ఉంది. జిల్లాలో మొత్తం 1,131 అంగన్‌వాడీ కేంద్రాలు ఉండగా.. వాటిలో కేవలం 525 కేంద్రాలకు మాత్రమే సొంత భవనాలు ఉన్నాయి. 185 కేంద్రాలు భవనాల్లో, 421 కేంద్రాలు ప్రభుత్వ పాఠశాలలు, పంచాయతీ కార్యాలయాలు, కమ్యూనిటీ హాల్లో కొనసాగుతున్నాయి. వాటి పరిధిలో 5,243 మంది గర్భిణులు, 5,014 మంది సంవత్సరం లోపు చిన్నారులు 5,761 మంది, ఏడాది నుంచి మూడేళ్లలోపు చిన్నారులు 19,535 మంది, మూడు నుంచి ఆరేళ్లలోపు చిన్నారులు 14,765 మంది ఉన్నారు

కాలిబాటల ఆక్రమణ

కరీంనగర్ :రాజీవ్‌చౌక్ నుంచి గాంధీరోడ్డులో రెండు వైపులా స్మార్ట్‌సిటీలో భాగంగా పాదచారులు రాకపోకలు సాగించేందుకు వీలుగా ఏర్పాటు చేసిన నడకదారులు ఆక్రమణకు గురవుతున్నాయి. నగరపాలక కార్యాలయం సమీపంలో దుకాణాల సముదాయం ఎదురుగా ఫుట్‌పాత్ ఆక్రమణ అధికారులకు కనిపించడం లేదు. నిత్యం వేల సంఖ్యలో రాకపోకలు సాగిస్తుండగా ఈసేవా కేంద్రానికి వెళ్లకుండా దారి మొత్తం అడ్డాగా మార్చుకొని ఆక్రమించారు. ఈ ప్రాంతంలో ప్రతి రోజు ఫిర్యాదులు వస్తున్నా పట్టించుకోవడం లేదు. పాదచారుల భద్రతకు పెద్దపీట వేస్తూ రూ.కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న కాలిబాటల నిర్వహణ గాలికి వదిలేశారు. వాటిపై పర్యవేక్షణ లేక దుకాణాదారులు ఆక్రమించుకుంటున్నారు. అలా నిర్మిస్తున్నారో లేదో ఆక్రమణలతో సామగ్రి ఉంచి మూసి వేస్తున్నారు. కరీంనగర్ నగర పాలక సంస్థ, స్మార్ట్‌సిటీ, రహదారులు, భవనాల శాఖ పరిధిలోని ప్రధాన, అంతర్గత వీధుల్లో రూ.కోట్లు వెచ్చించి నడకదారులు నిర్మిస్తున్నారు. పాదచారులు సులువుగా రాకపోకలు సాగించేలా, రోడ్డు ప్రమాదాల నుంచి తప్పించేందుకు ఫుట్‌పాత్‌లకు ప్రాధాన్యం ఇచ్చారు. మూడేళ్లుగా వీటి నిర్మాణంపై నగర పాలక సంస్థ ప్రత్యేకంగా దృష్టి సారించింది. స్మార్ట్ రహదారి ఎక్కడ తీర్చిదిద్దినా కాలినడక తప్పనిసరి చేశారు. ఆ ప్రాంతం సుందరంగా కనిపిస్తుండటంతోపాటు నగర స్థాయి హోదాలా ఆకర్షిస్తోంది. రద్దీ సమయంలో ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలతోపాటు నగరవాసులు రోడ్డుపై కాకుండా ఫుట్‌పాత్‌పై నడిచేందుకు ప్రయత్నిస్తే చీదరింపులే వినిపిస్తున్నాయి. దారి లేనట్లు ఇక్కడి నుంచి నడవడం ఏమిటని దుకాణాల యజమానులు బెదిరింపులకు దిగుతున్నట్లు ఇటీవల నడకదారిపై రాకపోకలు సాగించే

ప్రజలు చెబుతున్నారు. దుకాణాల్లో ఎంత సామగ్రి ఉంటుందో అంతమేర బయట ఉంటుందని ఆగ్రహిస్తున్నారు. రాజీవ్‌చౌక్ నుంచి గాంధీరోడ్డు, నగర పాలక దుకాణాల సముదాయం ఎదురుగా, మార్కెట్ రోడ్డు, కలెక్టరేట్ రోడ్డు, ప్రభుత్వాసుపత్రి వెనక, సవారన్‌స్ట్రీట్, గోదాంగడ్డ, కశ్మీర్‌గడ్డ, సీపీ కార్యాలయం నుంచి బస్టాండ్ వైపు, జ్యోతినగర్, విద్యానగర్ రోడ్డుతోపాటు 14.5 కిలోమీటర్ల పొడవునా ఉన్న ప్రధాన రహదారులకు ఇరువైపులా ఫుట్‌పాత్‌లు మాయమవుతున్నాయి. నడక దారులు ఆక్రమించకుండా ఉన్నతస్థాయిలో వీటి రక్షణకు ఆరు నెలల కిందట ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు.ఫుట్‌పాత్‌లు, రోడ్ల మీద ఉన్న ఆక్రమణలపై అవగాహన కల్పించినా ఎప్పటిలాగే తయారైం ది. అధికారులపై రాజకీయ ఒత్తిళ్లు పెరిగిపోవడం, క్షేత్రస్థాయిలో తిరుగుతున్న సిబ్బందిపై బ్లాక్‌మెయిల్ చేస్తుండటంతో చేసేది లేక వెనుదిరుగుతున్నారు. అదనపు కలెక్టర్ స్థాయిలో వీటి పర్యవేక్షణ చేయాలని గతంలో నిర్ణయించినా మున్నాళ్ల ముచ్చటగా మారుతోంది. రూ.కోట్ల ప్రజాధనం ఖర్చు చేసి నిర్మిస్తున్న వీటిని.. పాదచారులు వినియోగించుకోకుండా నిర్మించడం ఎందుకనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

విద్యుత్తు కోతలు.. తీరని వెతలు

కాగజ్‌నగర్ :సిర్పూరు– కాగజ్‌నగర్ నియోజకవర్గ పరిధిలో వరి సాగు ఎక్కువగా ఉంటుంది. సరిపడా నీటి వనరులు ఉన్నా.. అప్రకటిత కోతలతో అవస్థలు పడుతున్నామని రైతులు ఆవేదన చెందుతున్నారు. మొదట్లోనే పరిస్థితి ఇలా ఉంటే పంట చేతికివచ్చే దశలో చి'వరి'కి నీరందుతుందో లేదోనని కొందరు పొలా లను బీడుగా వదిలేస్తున్నారు. మరికొందరు దుక్కి దున్ని నాట్లు వేయకుండా వదిలేశారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. డిమాండ్‌కు అనుగుణంగా పై నుంచి సరఫరా లేక తరచూ అంతరాయం ఏర్పడుతోంది. దీనికితోడు సాంకేతిక సమస్యలు అన్నదాతల పాలిట శాపంగా మారాయి. మరోవైపు ఫిబ్రవరిలోనే ఎండలు మండుతుండటంతో విద్యుత్తు వినియోగం గరిష్ఠానికి చేరుతోంది. వీటి ప్రభావం పంటలపై పడుతోంది. త్రీఫేజ్ తిప్పలు..: జిల్లాలో దహెగాం, కౌటాల, సిర్పూర్(టి), కాగజ్‌నగర్, ఆసిఫాబాద్, తిర్యాణి తదితర మండలాల పరిధిలో వరి ఎక్కువగా సాగవుతోంది. యాసంగిలో 52 వేల ఎకరాల్లో వరి సాగు చేస్తున్నట్లు వ్యవసాయ అధికారుల అంచనా. ఏడు వేలకుపైగా వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్లున్నాయి. వ్యవసాయానికి సంబంధించిన త్రీఫేజ్ విద్యుత్తు ఎప్పుడు వస్తుందో.. ఎప్పుడు పోతుందో తెలియక రైతులు ఆందోళన చెందుతున్నారు. కొందరు గంటల తరబడి మోటార్ల వద్దే నిరీక్షిస్తున్నారు. 10 ఎకరాల్లో వరితో పాటు కూరగాయలు సాగు చేస్తున్నా. కరెంట్ కోతలతో ఇబ్బంది అవుతోంది. వ్యవసాయానికి నాలుగైదు గంటలు మాత్రమే త్రీఫేజ్ విద్యుత్తు సరఫరా చేస్తున్నారు. రాత్రి వేళ కళ్లలో వొత్తులు

వేసుకొని ఎదురు చూడాల్సిన పరిస్థితి నెలకొంది. చివరి మడులకు నీరు అందక పంటలు ఎండుతున్నాయి. విద్యుత్తు అధికారులు మాత్రం రెండు విడతలుగా 16 నుంచి 18 గంటల వరకు నాణ్యమైన త్రీఫేజ్ విద్యు త్తును అందిస్తున్నట్లు చెబుతుండగా, కేవలం అయిదు గంటలు మాత్రమే సరఫరా చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. జిల్లాలో వరి, మిర్చి, వేరుశనగ, మొక్కజొన్న, మినుములు, కూరగాయలు సాగు చేస్తున్నారు. వరి సాగుకు నీటి వినియోగం ఎక్కువగా ఉంటుంది. ఒక్కసారి ఎండితే మళ్లీ పుంజుకోవడం కష్టం. నిరంతరాయంగా మోటారు నడిస్తేనే అన్ని మడులకు నీరందుతుంది.కరెంటు సైతం ఎప్పుడో వస్తుందో తెలియక నిత్యం ఆరా తీయాల్సి వస్తోందని రైతులు అంటున్నారు.

అధ్వానంగా తూనికలు, కొలతల శాఖ తీరు

భువనగిరి:మార్కెట్‌లో తూకాల్లో మోసాలు జరుగుతున్నా అరికట్టే వారే కరవయ్యారు. కొందరు వ్యాపారులు ఆడిందే ఆటగా మారింది. జిల్లా ఆవిర్భావం నుంచి ఇన్‌ఛార్జి అధికారే దిక్కు కావడంతో ఈ శాఖ తనిఖీలు నామమాత్రంగానే నిర్వహిస్తున్నారు. కూరగాయాలు, ఇతర నిత్యావసర సరకుల తూకంలో హెచ్చు తగ్గుల నియంత్రణ, తూకం యంత్రాల లైసెన్స్‌ల రెన్యూవల్‌పై పర్యవేక్షణ కొరవడింది. జిల్లాకు ఒక జిల్లా తూనికల కొలత అధికారి, ఇద్దరు అసిస్టెంట్‌లు ఒక ఆటెండర్ ఉండాలి. ప్రస్తుతం తూనికల కొలతల అధికారి సంజయ్‌కృష్ణ హైదరాబాద్‌లో ఓ జోన్ బాధ్యతలు నిర్వహిస్తూ జిల్లాలో అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఇద్దరు అసిస్టెంట్ల పోస్టులు ఖాళీలు ఉన్నాయి. ఒక ఆటెండర్ కార్యాలయ విధులు నిర్వహిస్తున్నారు. అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న అధికారి ఒక్కరే జిల్లాలో 17 మండలాల్లో తనిఖీలు చేయాల్సి ఉంటుంది. గతంలో తనిఖీలు చేసిన కేసుకు సంబంధించి న్యాయస్థానాలకు హాజరు, సమావేశాలతో తనిఖీలు అంతంతమాత్రంగానే జరుగుతున్నాయి. జిల్లాలో పోలీసుల దాడులతో ఇటీవల పాల కల్తీ వ్యాపారం వెలుగులోకి వచ్చింది. రసాయ నాలతో కల్తీ పాలు తయారు చేస్తున్నారు. టీ పొడులు, కాఫీ, కారం పొడి, పసుపు, ఇతర వంట సామగ్రి కల్తీ ప్యాకెట్ల విక్రయాలు చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. వివిధ రకాల ఎలక్ట్రికల్ వస్తువులు, హార్డ్‌వేర్, శానిటరీకి సంబంధించిన, నిర్మాణ సామగ్రిపై కంపెనీల వివరాలు లేకుండానే అమ్ముతున్నారు. దుకాణాల్లో ఆయా వస్తువులు తనిఖీలు చేసి సంబంధిత బ్రాండ్ ప్యాకింగ్ సరైనదో గుర్తించాలి. డీలర్ల నుంచి విక్రయ రికార్డుల పరిశీలన, స్టాంపింగ్ విషయాలు గుర్తించి నకిలీ లను అరికట్టాలి. మరోవైపు పెట్రోల్ బంకుల్లోనూ మూడు నెలలకొకసారి పరిశీలించాల్సి ఉన్నా ఎక్కడా తనిఖీలు చేసిన దాఖలులు లేవు. హైదరాబాద్‌తోపాటు జిల్లాలో బాధ్యతలు నిర్వహిస్తూ అన్ని మండలాలలో తనిఖీలు చేస్తున్నాం. నిబంధనలకు విరుద్ధంగా తూకం హెచ్చు తగ్గులు ఉన్నవాటిని గుర్తించి కేసులు నమోదు చేస్తున్నాం. ఎక్కడైనా నకిలీలు, తూకంలో మోసానికి సంబంధించి ఫిర్యాదులు చేసినట్లయితే తనిఖీలు చేపట్టి చర్యలు తీసుకుంటాం.

కుంగిన తరోడ వంతెన

- నిలిచిన అంతర్రాష్ట్ర రాకపోకలు

ఆదిలాబాద్ : జైనథ్ మండలం తరోడ(బి) గ్రామం వద్ద 35 ఏళ్ల కిందట నిర్మించిన వంతెన పగుళ్లు తేలి కుంగిపోయి ప్రమాదకరంగా మారింది. ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితి ఏర్పడింది. 2018 ఆగస్టు 16న కురిసిన భారీ వర్షానికి సాత్నాల ప్రాజెక్టు గేటు ఎత్తడంతో వంతెనపై వాగు ఉధృతితో అప్రోచ్ రోడ్డు కోతకు గురైంది. వంతెనపై పగుళ్లు ఏర్పడి రాకపోకలు స్తంభించాయి. ఆర్‌అండ్‌బీ శాఖ పరిధిలో ఉన్న ఈ వంతెనకు అప్పటి అధికారులు తాత్కాలికంగా మరమ్మతులు చేపట్టి రాకపోకలు పునరుద్ధరించారు. వంతెనపై భారీ వాహనాల రాక పోకలు నిషేధించారు. తర్వాత ఎన్‌హెచ్ 353బీ జాతీయ రహదారిగా మారడంతో మహారాష్ట్రలోని చంద్రపూర్ నుంచి ఆదిలాబాద్‌కు వందల సంఖ్యలో భారీ వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. తాజాగా వంతెన కుంగిపోయి, పగుళ్లు ఉండటాన్ని గ్రామస్థులు గుర్తించారు. రాకపోకలు స్తంభించాయి. వాహనాలు వెళ్లకుండా పోలీసులు నిరాల మీదుగా దారి మళ్లింపు చర్యలు చేపట్టారు. వంతెన కుంగడంతో అంతర్రాష్ట్ర రాకపోకలు నిలిచిపోయాయి. పోలీసులు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టారు. జైనథ్, బేల మండలాల ప్రజలు ఆదిలాబాద్ వెళ్లాలంటే నిరాల, అడ మీదుగా ఆదిలాబాద్ మండలం లాండసాంగ్వి మీదుగా వెళ్లాలి. ఈ దారి గుండా వెళ్లాలంటే అవస్థలు పడాల్సిందే. దారి పొడవునా గుంలమయంగా మారింది. ప్రతి రోజు ఉదయం పాఠశాలకు విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రభుత్వ కార్యాల యాల్లో విధులు నిర్వహించే అధికారులు ఈ దారిగుండా రావాలి. గుంతలను పూడ్చి మరమ్మతులు చేపడితే ప్రమాదాలు జరగకుండా ఉంటుంది. ఇక్కడ ఇప్పటికప్పుడే కొత్త వంతెన నిర్మించడం సాధ్యమా అనే ప్రశ్నలు మొదలయ్యాయి. జిల్లాలోని బేల నుంచి జైనథ్ మండలం భోరజ్ వరకు ఉన్న ఈ జాతీయ రహదారి విస్తరణ కోసం ఇప్పటికే రూ.490 కోట్లు మంజూరయ్యాయి. ఇందులో భాగంగా తరోడ వద్ద రూ.25 కోట్ల అంచనా వ్యయంతో హైలెవల్ వంతెనకు ప్రతిపాదించారు. ఇప్పుడున్న వంతెన కంటే 3 మీటర్లు ఎత్తులో ఈ వంతెన నిర్మించనున్నారు. కాకపోతే దీనికోసం టెండర్ల ప్రతిపాదన, టెండర్ల నిర్వహణకు నాలుగు అయిదు నెలల సమయం పడుతుందని అధికా రుల అంచనా. ఆ తరువాత వంతెన పనుల మొదలెట్టి పూర్తిచేయాలంటే ఏడాది వరకు సమయం పడుతుందని పేర్కొంటున్నారు. అప్పటి వరకు ప్రజలకు ఇబ్బందులు తప్పేలా లేవు. వంతెన పరిశీలన కోసం ఒకటి రెండు రోజుల్లో అధికారుల బృందం రానుంది. ఈ మేరకు జాతీయ రహదారుల డీఈ సుభాష్, జేఈ భూపేష్‌లు ఆదివారం వంతెనను పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదిక అందించారు. ప్రత్యా మ్నాయ మార్గం కోసం జైనథ్ మండలం నిరాల నుంచి ముక్తాపూర్, అడ, ఆదిలాబాద్ మండలం అర్లి, లాండసాంగ్వి గ్రామాల మీదుగా ఆదిలాబాద్‌కు ఉన్న రహదారిని ఉయోగించుకునేలా ప్రతిపాదించారు. ప్రస్తుతం కుంగిపోయిన వంతెనను తాత్కాలికంగా ఉపయోగించవచ్చా? లేదా? అనేది కమిటీ నిర్ధారించనుంది.

అసంపూర్తి సర్వీసు రోడ్డుతో అవస్థలు

చౌటుప్పల్ :చౌటుప్పల్ పురపాలిక కేంద్రంలో సర్వీసు రోడ్డు అసంపూర్తిగా ఆగిపోయింది. మల్కాపురం నుంచి నందిగామ వరకు జాతీయ రహదారిని నిర్మించిన జీఎంఆర్ ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణ గుత్తేదారు సంస్థ ఈ పనిని పూర్తి చేయాల్సి ఉంది. వారు స్థానికంగా 2014లో సర్వీసు రోడ్డును జాతీయ రహదారికి ఇరువైపులా నిర్మించారు. స్థానికులు కొందరు తమ సొంత స్థలం అంటూ అభ్యంతరం తెలపడంతో స్థానికంగా బస్‌స్టేషన్ పక్కన సమాధులు ఉన్న చోట, కళాంజలి దుకాణం ప్రాంతంలో తారు రోడ్డు వేయలేదు. లక్కారంలో అడ్డుగా ఉన్న దర్గా విషయంలో ముతవలి అభ్యంతరం చెప్పడంతో సర్వీసు రోడ్డు నిర్మించకుండా వదిలేశారు. దీంతో పాటు స్థానికంగా చెరువు అలుగు నుంచి విడుదలయ్యే వరద నీరు పారేందుకు ప్రత్యేకంగా కాలువలు నిర్మించలేదు. దీంతో రెండేళ్ల క్రితం అలుగు నుంచి విడుదలైన వరదనీరు సర్వీసు రోడ్డును ముంచెత్తింది. ఇళ్లు జలమయం అయ్యాయి. చెరువు అలుగు ప్రదేశం నుంచి వలిగొండ చౌరస్తా వరకు సర్వీసు రోడ్డును పురపాలిక ఆధ్వర్యంలో పొక్లెయిన్‌తో తవ్వి వరద నీటిని డ్రైనేజీలోకి మళ్లించాల్సి వచ్చింది. ఆ గోతులు అలాగే ఉన్నాయి. సర్వీసు రోడ్డు నిర్మాణం పూర్తి కాలేదు. పాదచారులు, వాహనదారులు నిత్యం నరకయాతన పడుతున్నారు. చౌటుప్పల్–లక్కారం మధ్య రాకపోకలకు సర్వీసు రోడ్డు నిర్మాణం పూర్తి చేయలేదు. దీంతో దర్గా ఎదుటి నుంచి మళ్లీ సర్వీసు రోడ్డులోకి హైవేపై రాంగ్ రూట్‌లో వంద మీటర్ల దూరం వెళ్లాల్సిన పరిస్థితి ఉంది. దర్గా సమీపంలో ట్రాఫిక్ పోలీసులు మాటు వేసి రాంగ్‌రూట్‌లో వచ్చావంటూ ఫొటో తీసి జరిమానా చలాన్లను ద్విచక్రవాహనదారుల ఇళ్లకు పంపుతున్నారు. ఇది నిత్యం

ఇక్కడ ఎదురయ్యే సమస్య. రెండోది...వివిధ అవసరాల కోసం ఇళ్ల నుంచి రోడ్డుపైకి వచ్చిన వాహనదారులు వారి వాహనాలను నిలిపేందుకు పట్టణ కేంద్రంలో పార్కింగ్ స్థలాలను ఎక్కడా కేటాయించలేదు. దీంతో గత్యంతరం లేక సర్వీసు రోడ్డు పక్కన నిలుపుతున్నారు. ట్రాఫిక్ పోలీసులు ఆ వాహనాల ఫొటోలు తీసి జరిమానా విధిస్తున్నారు. సర్వీసు రోడ్డు నిర్మాణం పూర్తి చేసినా, తమకీ జరిమానాలు తప్పేవని వాహనదారులు లబోదిబోమంటున్నారు. జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా చౌటుప్పల్‌లో ఇరువైపులా సర్వీసు రోడ్డును నిర్మించాల్సిన బాధ్యత మా సంస్థదే. 2014లో సర్వీస్ రోడ్డు నిర్మాణం చేస్తున్న సమయంలో స్థలం విషయంలో అభ్యంతరం వచ్చింది. కొందరు న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో పనులు ఆపేశాం. కోర్టు నుంచి ఆదేశాలు వస్తే అసంపూర్తి సర్వీసు రోడ్డును పూర్తి చేయడానికి సిద్ధంగా ఉన్నాం.

అమలుకాని నిషేధం..ఆగని ప్లాస్టిక్ వినియోగం

భైంసా:పాలిథిన్ ప్రభావంతో ప్రజలు, ఇతర జీవాల ఆరోగ్యానికి నష్టదాయకమని గుర్తించిన ప్రభుత్వం వాటి వినియోగాన్ని నిషేధించింది. వాటితో తయారయ్యే వస్తువుల వ్యర్థాలతోనూ పర్యావరణం దెబ్బతిని ప్రకృతి వైపరిత్యాలకు దారితీస్తోంది. పాలిథ్విన్ వాడకంతో ఎ దురయ్యే అనర్థాలపై అవగాహన కల్పించినా జనంలో మార్పు రావ డం లేదని పర్యావరణ హితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నిరక్షరాస్యులు ఉండడంతో అవగాహన లేక వినియోగిస్తున్నారు. ప్లాస్టిక్ వినియోగం యోగక్షేమం కాదని తెలిసినా పట్టణ వాసులు, విద్యావంతులు, ఉద్యోగులు అదే బాటలో వెళ్తున్నారు. మార్కెట్‌నుంచి వస్తువులు, సరకులను దుకాణ దారులు ఇచ్చే ప్లాస్టిక్ సంచుల్లో తెచ్చుకోవడం పరిపాటిగా మారింది. మరోవైపు హోటళ్లు, కర్రీ పాయింట్‌ల నుంచి వేడి ఆహార పదార్థాలు, కూరలు, సాంబారు, ఛాయ్, కాఫీలను పాలిథ్విన్ పొట్లాల్లో తెచ్చుకుని ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. 2022 జులైలో 75 మైక్రాన్ల లోపు ప్లాస్టిక కవర్లను ప్రభుత్వం నిషేధించగా డిసెంబరులో 121 మైక్రాన్ల ఉత్పత్తులను నిషేధిత జాబితాలో చేర్చింది. అమలులో అధికారులు మొక్కుబడిగా ఒకటి రెండు సమావేశాలు నిర్వహించి ఇక బాధ్యత తీరిపోయిందని మళ్లీ అటు వైపు దృష్టి సారించక పోవడంతో ప్లాస్టిక్ విక్రయాలు, వినియోగం కొనసాగుతోందనే విమర్శలు వినిపిస్తున్నాయి. అధికారుల తనిఖీలు, జరిమానాలు నామమాత్రమే అయ్యాయి. పాలిథిన్ నిషేధంపై అధికారులు, విద్యావంతులు, స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాలు ముందుకొచ్చి ఉద్యమంలా ప్రజా చైతన్య

కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరముంది. ప్లాస్టిక్ ప్రభావంతో జరిగే అనర్థాలను ప్రజలకు వివరించాలి. దుకాణదారులు, హోటళ్ల యజమానులు, కూరగాయలు, పండ్ల విక్రేతలతో అధికారులు సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించాలి. ప్రతి ఒక్కరిలో మార్పు రావాలి. ప్లాస్టిక్ వినియోగానికి దూరంగా ఉండాలి. సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించే కృషి చేయాలి. పేపర్ టీకప్పు. విస్తరాకులపై పలుచని పాలిథిన్ పొర ఉంటుంది. వేడి పదార్థాలు వేసినప్పుడు ఆ పొర కరిగి మనం తీసుకనే పదార్థంలో కలిసి కడుపులోకి చేరి అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందని నిపుణులు తెలుపుతున్నారు. వేడి పదార్థాలు, పాలు, పెరుగు వంటి వాటికి డబ్బాలు, గిన్నెలు భోజనానికి పళ్లాలు వినియోగించాలని సూచిస్తున్నారు.

టెండర్లు కొలిక్కి వచ్చేదెన్నడు?

మహబూబ్‌నగర్ : దేవుడు వరమిచ్చినా పూజారి కరుణించలేదన్న చందంగా మారింది రహదారుల పరిస్థితి.. కొన్నేళ్లుగా వర్షాలకు దెబ్బతిన్న ఆర్‌అండ్‌బీ, పంచాయతీరాజ్ శాఖల రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని నిశ్చయించిన ప్రభుత్వం ఆమేరకు నిధులు మంజూరు చేసింది. వీటితో గతుకుల రహదారులకు మహర్దశ వచ్చిందని ప్రజలు, వాహనదారులు సంబరపడ్డారు. అయినా పరిస్థితిలో ఇప్పటివరకూ ఎలాంటి మార్పూ రాలేదు. మరమ్మతులు కేవలం ప్రకటనలకే పరిమితమయ్యాయి. 2021–22 వార్షిక ప్రణాళిక ప్రకారం రెండు నెలల క్రితం నిధులు మంజూరైనా టెండర్ల ప్రక్రియ ఓ కొలిక్కి రాకపోవడంతో రహదారుల అభి వృద్ధికి అడుగులు ముందుకు పడడం లేదు. గతంలో పనులు చేపట్టిన గుత్తేదారులకు బిల్లుల చెల్లింపులో జాప్యమే ఇందుకు కారణమని సంబంధిత అధికారుల ద్వారా తెలిసింది.వనపర్తి జిల్లాలోని పెద్ద మందడి, ఖిల్లాగణపురం మండలాల్లోని వివిధ గ్రామాలకు వెళ్లే ఆర్ అండ్‌బీ రహదారులు అనేక చోట్ల దెబ్బతినడంతో రెండు, మూడేళ్లగా వీటిపై ప్రయాణాలు నరకప్రాయంగా మారాయి. ఖిల్లాగణపురం మండలంలోని సోలీపూర్, మానాజీపేట, శాపూర్, ఖిల్లాగణపురం, రోడ్డు మీదితండా, తిర్మలాయపల్లి శివారు వరకు రహదారిపై అడుగడుగునా ఏర్పడిన గుంతలతో తీవ్ర అవస్థలు పడాల్సి వస్తోందని వాహనదారులు వాపోతున్నారు. పెద్దమందడి మండలంలోని గట్టఖానాపూర్, ఊరంచుతండాల మీదుగా వెల్జూరు వరకు దాదాపు పది కిలోమీటర్ల మేర రోడ్డు దెబ్బతిని, పరిస్థితి అధ్వానంగా మారింది. వీటితోపాటు ఇతర గ్రామాలకు వెళ్లే రోడ్లు కూడా గుంతలమయంగా మారాయి. వనపర్తి జిల్లాకేంద్రంలోని ఆర్టీసీ డిపో నుంచి పదిహేను నిమిషాలకో బస్సు చొప్పున ప్రయాణిస్తుంటుంది.

గిరి' రైతులను ఊరిస్తున్న త్రీఫేజ్ కరెంట్!

ఆదిలాబాద్:ఉచిత త్రీఫేజ్ విద్యుత్తు కనెక్షన్ల కోసం ఎంపికైన ఆదివాసీ గిరిజన రైతులకు త్రీఫేజ్ విద్యుత్తు సౌ కర్యం కల్పించడంలో చేస్ల వరకు విద్యుత్తు స్తంభాలు ఏర్పాటు చేయడంతోపాటు తీగలు అమర్చడం, ముగ్గురు, నలుగురు రైతులుంటే వారిని కలిపి 25 కేవీఏ, అయిదు నుంచి 10 మంది వరకు ఉంటే వారి కోసం 63 కేవీఏ, 10 నుంచి 100 మంది రైతుల వరకు 100 కేవీఏ నియంత్రికలను ఏర్పాటు చేయాల్సి ఉంది. దీని కోసం అవసరమైన నిధులను ఐటీడీఏ ద్వారా నేరుగా తెలంగాణ ఉత్తర విద్యుత్తు పంపిణీ సంస్థ(టీఎస్ఎన్‌పీడీసీ ఎల్)కు చెందిన అధికారులకు డీడీల రూపంలో చెల్లిస్తోంది. అటవీశాఖ అనుమతులు లేకపోవడంతో పనుల్లో తీవ్ర జా ప్యం జరుగుతోంది. ఉమ్మడి జిల్లాలోని 200 గ్రామాలు రిజర్వు అటవీ ప్రాంతంలో ఉన్నాయని వాటిలో అనుమతి లేదని అటవీశాఖ అభ్యంతరం తెలపడంతో పనులు నిలిచిపోయాయి. ఇంకా 49 గ్రామాలలో పనులు కొనసాగుతున్నాయి. ఉట్నూరు మండలం హీరాపూర్, దొంగచింత, శాంతపూర్, బాబాపూర్, కామాయిపేట గ్రామాలు అటవీ ప్రాంతంలో ఉన్నాయని అక్కడ పనులు చేయడానికి అటవీశాఖ అనుమతి ఇవ్వలేదు. ఇచ్చోడ మండలంలోని దాబా, బాబ్జిగూడ, గోండుగూడ గ్రామాలలోనూ పనులు నిలిచిపోయాయి. సిరికొండ మండలం పోచంపల్లి, రిమ్మా, చీమన్‌గోంది, కొలాంగూడలలో ఆగిపోయాయి. కెరమెరి, తిర్యాణి, సిర్పూరు(యు) మండలాలలోని గ్రామాలలో అటవీశాఖ అనుమతి లేదని పనులను అడ్డుకుంది. నిర్మల్ జిల్లాలోని పెంబి, ఖానాపూర్, కడెం మండలాలల్లోని గ్రామాల్లో ప్రభుత్వం అడ్డుకుంది. ఈయన ఉట్నూరు మండలం శాంతాపూర్‌కు చెందిన ఆదివాసీ రైతు మాన్కు. ఈయనకు మూడెకరాల వ్యవసాయ భూమి ఉంది. త్రీఫేజ్ కరెంటు సదుపాయం లేక వర్షాధారంగానే సేద్యం చేయాల్సిన పరిస్థితి.

Printed And Published By V.Narsingam, On Behalf Of Ch.V. Prabhakar Rao And Printed At Sri Sharadha Offset Printers. H.No.9-14/8/3, Buggaram Village And Mandal, Buggaram Gramapanchayath- 505454, Jagtial District, Telangana State.. Published At 6-6-206,Padma Nagar, Jagtial - 505327, Jagtial District, Telangana State.
Editor : Ch V. Prabhakar Rao, Rni T.C. Teltel 2021/81092 Phone : 9391533339 Email: Prajamantalu@Gmail.Com